# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 22 డిసెంబర్ 2023

## ప్రభుత్వ పాఠశాలల్లో జగన్ పుట్టిన రోజు వేడుకలు చేయించడం సిగ్గుచేటు

– తెదేపా కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి



కడప వైద్యవిభాగం, డిసెంబరు 21, ప్రభాతవార్త

జగన్ ఏమన్నా స్వాతంత్ర్య సమర యోధుడా ఆయన అభిమానులు అభిమానం తో జన్మదిన వేడుకలు చేయాలని కానీ బల వంతంగా కాదని జగన్ పుట్టిన రోజు వేడుకలు ప్రభుత్వ పాఠశాల్లో చేయించడం సిగ్గుచేటని తెదేపా కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి ఆరోపించారు. గురువారం ఆమె మాట్లా డుతూ నాలుగేళ్లుగా గుర్తుకు రాని అభివృద్ధి ఇప్పుడు డిప్యూటీ సీఎం అంజాద్ బాషాకు గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నిం చారు. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో జిమ్మిక్కులు చేస్తున్నా రన్నారు. కొద్ది నెలలుగా కడప నగరంలో ట్రాఫిక్ అస్తవ్యస్తమై ప్రజలు అల్లాడిపోతున్నారని వాపోయారు. నారా లోకేష్ ముగింపు యాత్ర కు ప్రజలు సునామీలా వచ్చారని ఒక్క ఛాన్స్ అని రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచారని సీఎం జగన్‌పై మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయమన్నారు.

బద్వేలుకు చేరుకున్న

## అయోధ్య శ్రీ రామచంద్ర స్వామి వారి అక్షింతలు

బద్వేలు, డిసెంబరు 21 ప్రభాతవార్త

విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యలో ఈ నెల 25వ తేదిన అయోధ్య శ్రీ రామచంద్రుల అక్షింతల శోభాయాత్రను పురవీధులలో నిర్వహించుటకు సిద్దం చేస్తున్నామని విశ్వహిందు పరిషత్ సభ్యులు చెన్నమరాజు రామకోటిరాజు, కొండపల్లి సుబాష్, సంజీవరెడ్డి, తిరుమలరెడ్డి, వెంకటేశ్వరరావు, ఎస్‌వి.సుబ్బారావు తెలిపారు. పట్టణంలో ఉండే హిందువులందరూ సోమవారం జరిగే శోభాయాత్ర లో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ శోభాయాత్రలో ప్రతి హిందూ కుటుంబానికి శ్రీరామచంద్రుని అక్షింతలు అందజేయనున్నట్లు విశ్వహిందూ పరిషత్ సభ్యులు తెలిపారు. అయోధ్యలో జనవరి 22 అయోధ్యలో జరిగే కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రతి హిందూ ఇంట్లో ఉంచుకుని ఆరోజు అక్షింతలు చల్లుకోవాలని కోరారు. నేరుగా అయోధ్య నుంచి వచ్చిన ఈ అక్షింతలను ఒక యాత్రలా పండుగలా నిర్వహించుకుని ప్రతి హిందువు వీటిని తీసుకోవాలన్నారు.

# మెడికల్ షాపుల్లో మందుల గారడి ...

## పేరు ఒకరిది నిర్వహణ మరొకరిది



రాయచోటి,డిసెంబర్20, ప్రభాత వార్త :

ప్రజల అవసరాలు బలహీనతలే వారి వ్యాపారం చిన్నపాటి రోగాలకు వైద్యశాలకు వెళ్లకుండా మెడికల్ దుఖాణాలను ఆశ్రయించే అమాయకులతో మందుల గారడీ చేస్తారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ షాపు నిర్వహకులు డాక్టర్ అవతారమెత్తి మాత్రలు టానిక్కులు ఇస్తున్నారు. రూపాయి విలువ చేసే మందులను పది రూపాయల వరకు విక్రయిస్తున్నారు. నకిలీ, కాలం చెల్లిన మందులను కూడా పేదలకు అంటగడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. అన్నమయ్య జిల్లాలో మెడికల్ షాపుల వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతుంది. మెడికల్ దుకాణాల్లో చోటు చేసుకొనే అక్రమాలకు అడ్డుకట్టు వేయాల్సిన ఔషద నియంత్రణ అధికారులు పత్తా లేకుండా పోతు న్నారు. నెల వారీ మామూళ్లు వారి జేబులు నిండుతున్నందుతే నామ మాత్రపు తనిఖీలు కూడా చేయడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాయచోటి రాజం పేట, కోడూరు, మదనపల్లె, లక్కిరెడ్డిపల్లె రామాపురం ప్రాంతాల్లో వీధికి ఒక మెడి కల్ దుకాణం వెలసింది. జలుబు దగ్గు జ్వరం ఒళ్లనొప్పులు వచ్చినప్పుడు పేదలు డాక్టర్ వద్దకు వెళ్లకుండా నేరుగా మెడికల్ షాపులకు వెళ్తున్నారు. ఇలా చేయడం వలన ప్రజలు అనారోగ్యం కొనితెచ్చుకున్నట్లే అని కొంత మంది వైద్యులు హెచ్చ రిస్తున్నారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ షాపు నిర్వాకులే డాక్టర్ల అవతా రం ఎత్తి మాత్రలు, టానిక్‌లు ఇస్తున్నారు. రోగం వెంటనే తగ్గడానికి మెడికల్ నిర్వాహకుడు అధిక డోస్ మందులను విక్రయిస్తున్నట్లు సమాచారం. వీటిని వేసుకుంటే భవిష్యత్‌లో వారి శరీరానికి ఇతర మందులు పనిచేయకుండా పోయే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరి కొంత మంది మెడి కల్ దుకాణాలకు వచ్చే రోగులకు ఇంజక్షన్లను కూడా ఇస్తున్నట్లు తెలిసింది. పేద ప్రజలను టార్గెట్ చేసుకొని రూపాయి విలువ చేసే మందులను పది రూపాయల వరకు విక్రయిస్తున్నారు.

**నిబంధనలు పాటించడం లేదు :**

డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించకూడదని నిబంధనలు ఉన్నాయి, కానీ చాలి మంది మెడికల్ షాపు నిర్వాహకులు ప్రజల అవసరాలను అసరా చేసుకొని డాక్టర్ ప్రిస్క్రాప్షన్ లేకుండానే అధిక మొత్తంలో డబ్బులు లాక్కొని అడ్డగోలుగా మెడిసిన్‌ను విక్రయిస్తున్నారు. వారిచ్చే మందులకు ఎలాంటి రసీదు ఉండవు, ఈ మందులు వికటించినా ప్రశ్నించే అవకాశం ఉండదు.

**దాడుల పేరుతో అధికారుల మామూళ్లు:**

నిబంధనలు అతిక్రమించి మెడికల్ షాపులు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవలసిన ఔషద నియంత్రణ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిసున్నారని అరోపణలు ఉన్నాయి. దాడుల పేరుతో మెడికల్ షాపు నిర్వాహకుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని సమాచారం. కొత్తగా మెడికల్ షాపు ఏర్పాటు చేసుకోవాలన్నా డబ్బులు చెల్లించా ల్సిందే. ఏడాదికి ఇంత మొత్తం ఇవ్వాలని ప్రతి మెడికల్ షాపుతో ఒప్పందం కుదుర్చుకోవడం వల్ల ఆవైపు కన్నెత్తి చూడడం లేదని అంటున్నారు. దీంతో నకిలీ,కాలం చెల్లిన మందుల విక్రయాలు సాగుతున్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు దాడులు నిర్వహించి నిబంధనలకు విరుద్దంగా నడిచే మెడికల్ షాపులను సీజ్ చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసిన అవసరం ఉంది.

**ఫార్మాసిస్టుల జాడే లేదు:**

మెడికల్ షాపులలె ఫార్మసిస్టులు కనిపించడం లేదు. అన్నమయ్య జిల్లాలో వందల కొలది మెడికల్ షాపులు నిర్వహిస్తున్నారు. ఈ షాపులలో డిఫార్మసి, బిఫార్మసి చేసినవాళ్ళు మెడికల్ షాపులు నడపడం లేదు. ఫార్మాసిస్టులు లేకుండానే మండలు షాపులు నిర్వహిస్తున్నారు. ఫార్మసిస్టులు లేకుండా అమ్మకూడదని నిబంధనలు ఉన్నాయి. కానీ కొన్ని దుకాణాల్లో మాత్రం ఇది అమలు కావ డం లేదు. మెడికల్ షాపులు నిర్వహణకు డిపార్మసి, బిఫార్మసి చేసిన విద్యార్థుల సర్టిఫికెట్ తీసుకొని ఆ సర్టిఫికెట్లతో ఇతరులు మెడికల్ షాపులు ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫార్మాసిస్టు మెడికల్ స్టోర్‌లో ఉండి మందులు విక్రయించాల్సి ఉండగా ఇతరులు విక్రయిస్తున్నారు. ఇతరులు విక్రయించడం వల్ల కొన్ని సందర్బాలలో తెలియక వేరే మాత్రలు మందులు ఇవ్వడం వాటివల్ల రియాక్షన్ అవ్వడం జరు గుందని వైద్యులు అభిప్రాయబడుతున్నారు. ఇలా ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. ఇకనైనా జిల్లాలోని మెడికల్ షాపుల్లో ఫార్మాసిస్టులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధిక ధరలకు విక్రయిసునతన్న మెడికల్ షాపు లపై ఆకస్మిక దాడులు చేయాలని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నువ్వు ముందా? నేను ముందా?

## పోటా పోటీలుగా అవినీతి రాజ్యమేలుతున్న రెవిన్యూ-ట్రాన్స్‌కో. అడిగినంత ఇచ్చుకో కావాల్సిన పత్రం పుచ్చుకో-ఇష్టం వచ్చిన చోట అమర్చుకో



విద్యుత్ ఏ.డి.ఈ కార్యాలయం





తహశీల్దార్ కార్యాలయం

రాజంపేట,డిసెంబర్21 ప్రభాతవార్త

నువ్వు ముందా నేను ముందా అంటూ పోటీలు పడడం ఆశ్చర్యంగా ఉంది. ఈ పోటీలు ఇద్దరు వ్యక్తుల మధ్య జరుగుతున్నాయి అనుకుంటే పప్పులో కాలేసినట్టే. ఇవి రెండు శాఖల మధ్య పోటాపోటీలుగా రాజ్యమేలుతున్న అవినీతి లీలలు. వీటి మధ్య జరిగే ఈ పోటీలే నువ్వు ముందా నేను ముందా అన్నట్లు పోటాపోటీలుగా ఆ శాఖల అధికారులు పనితీరుల వ్యవహారాలు,ఆదాయాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఇవి ఏవో కాదు రైల్వే కోడూరు నియోజకవర్గం లో రెవెన్యూ, ట్రాన్స్‌కో శాఖల మధ్య అక్రమ సంపాదన,అవినీతి పోటీలు జరుగుతు న్నట్లు తెలుస్తుంది. ఏ పత్రమైనా రెవెన్యూ శాఖలో కావాలంటే అడిగినంత ఇచ్చుకుంటే సంభందిత విఆర్వోలు లేకపోయినప్పటికీ విఆర్ఏ లే వీఆర్వోల సంతకాలు చేసి అమాయకపు రైతులు వద్ద అధిక మొత్తాన్ని తీసుకుని నకిలీ పత్రాలు ఇచ్చా వారిని అన్యాయం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఇలాంటి పత్రాలను వెనుక ముందు చూడకుండా వాటికి ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేసేం దుకు ట్రాన్స్‌కో శాఖ,రెవెన్యూ శాఖతో పోటీ పడడం ఆశ్చర్యకరంగా ఉన్నట్లు తెలుస్తుంది.నకిలీ పత్రానికి ట్రాన్స్‌కో అధికారులు రైతుల వద్ద అక్షలాది రూపా యలు తీసుకుని పత్రం ఒకచోట ఇస్తే మరో భూమిలో ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసేందుకు ఇష్టమొచ్చిన చోట అమర్చుకోమని వారు జారీ చేస్తున్న ట్రాన్స్ఫార్మర్లు వ్యవహారం అవినీతికి అద్దం పడుతుంది. ఇవి ఎక్కడో కాదు రైల్వే కోడూరు నియో జకవర్గం హెడ్‌క్వార్టర్‌లోని ఆ శాఖల అధికారులు ఇలా పోటీలు పడి పత్రాలు ఇవ్వ దంలో రెవెన్యూ వారిది చేతివాటం పొందినట్లు తెలుస్తుంది.దీంతో అసలు రైతు లకు అన్యాయం జరిగి, నకిలీ రైతులకు నకిలీ పత్రాలతో అధికారులకు కావల్సి నంత ఇచ్చి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పొందడం చూస్తుంటే ఇంతకంటే అవినీతి మరొకటి ఉండదేమో అని అనిపిస్తుంది. సాధారణంగా ట్రాన్స్‌కో శాఖలో రైతుకు ట్రాన్స్ఫార్మర్ కావాలంటే ప్రస్తుత ప్రభుత్వం మూడు పోల్లుతో కూడిన ట్రాన్స్ఫార్మర్ ఉచితంగా ఇస్తుంది. అయితే ఇలాంటి ఉచితంగా వచ్చే ట్రాన్స్ఫార్మర్లను ట్రాన్స్‌కో శాఖ అధికారులు అక్రమంగా అధిక మొత్తాలకు విక్రయిస్తున్నట్లు కూడా తెలుస్తుంది. ఈ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసేందుకు రెవెన్యూ శాఖలో పనిచేసే ఓ విఆర్ఏ ఫీజిబుల్ సర్టిఫికెట్లు, వోల్టా సర్టిఫికెట్లు వీఆర్వోల సంతకాలు పెట్టి అందజేసి వేలల్లో ఆదాయాలు దండుకున్నట్లు తెలుస్తుంది. సాధారణంగా విద్యుత్ తీగలు తగిలితే షాక్ తగులుతుందని భయపడడం సహజం అయితే విద్యుత్ శాఖ అధికారులు రైతులకు ట్రాన్స్ఫార్మర్లు బిగించాలన్నా,లైన్లు లాగాలన్నా వారు అడిగే అక్రమ అధిక మొత్తానికి రైతులు షాక్ తగిలి పడిపోక తప్పడం లేదని తెలుస్తుంది. వీరివీ లక్షల్లోనూ ఉన్నట్లు రైతులు ఆరోపిస్తున్నట్లు తెలుస్తుంది. వీరు ఇలా ఉంటే రెవెన్యూ శాఖ పత్రానికో రేటు, సంతకానికో రేటు అన్నట్లుగా తయారై బాగా దండుకున్నట్లు తెలుస్తుంది. వీరి పరిస్థితి ఇలా ఉంటే కింద పనిచేసే ఒకరిద్దరి వీఆర్ఏల పరిస్థితి మరీ దారుణంగా ఉన్నట్లు తెలుస్తుంది. వీరు వీఆర్ఏలా లేక రైతులకు అధికారులకు మధ్య దళారీలా ఉన్నట్లు కూడా అనుమానాలు వ్యక్త మవు తున్నట్లు తెలుస్తుంది. రైల్వే కోడూరు మండలంలోని ఎస్ ఉప్పర్‌పల్లి రెవిన్యూ పొలంలో 2642/4 లో అమర్చాల్సిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ను ఎంతో దూరంలో ఉన్న సర్వేనెంబర్ 2780 పొలంలో ఏర్పాటు చేసేందుకు ట్రాన్స్‌కో అధికారులు విద్యుత్ ఫోల్లను నాటించారు. అయితే ఒకచోట నాటాల్సిన ఫోల్లను మరోచోట నాటుతున్నారని కొంతమంది విమర్శించడంతో ప్రస్తుతానికి ఆ పనులు నిలిపేసినట్లు తెలుస్తుంది.అయితే రైతు మాత్రం లక్షలాది రూపాయలు ట్రాన్స్‌కో వాళ్ళకి ముట్టజెప్పి ఒక పొలంలోని ట్రాన్స్ఫార్మర్ మరొక చోట ఏర్పాటు చేసుకు నేందుకు సన్నద్ధమైనట్లు కూడా తెలుస్తుంది. ఈ విషయమై ట్రాన్స్‌కో ఏడిఈ కోడూరు వారిని వావరణ కోరగా భూములు సర్వే నెంబర్లు ఎక్కడ అన్నది తమకు తెలియదని రెవెన్యూ వారిచ్చిన అనుబతి పత్రా లను బట్టి ట్రాన్స్ఫార్మర్లను మంజూరు చేయడం జరుగుతుందని అలాంటి అవక తవకలు ఎక్కడైనా జరిగినట్లు తెలిస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుం టామని తెలిపారు అవేవిధంగా కోడూరు తాహిసిల్దార్ ను వీఆర్వో సంతకాలను ఫోర్జరీ చేసి వీఆర్ఏలు రైతులకు ఇచ్చావారి నుంచి ఆదాయాలను దండుకున్న విషయమై వివరణ కోరగా అలాంటివి తమ దృష్టికి వస్తే ఎవరైనా ఫిర్యాదు చేస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# వైరస్ తెగుళ్లతో టమోటా రైతుకు దిగులు

## ప్రభుత్వ అధికారులు ప్రకటనలకే పరిమితం టమోటా రైతులకు ఎక్కడా సూచనలు ఇవ్వడం లేదు?





మైదుకూరు రూరల్,డిసెంబర్ 21,ప్రభాతవార్త:

కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ భూమిపై ఆధార పడి జీవించే రైతులు ఎక్కువ శాతంగా ఉన్నారు.మైదుకూరు మండలం వనిపెంట పరధి ఏరియాలో టమోటా రైతులు వైరస్ తెగుళ్ళతో పంట బూడిద కలర్ గా మారి ఆకులు రాలిపోతు కాండం టమోటాలు మాత్రమే కనిపిస్తూ రైతు కంట కన్నీరు తెప్పిస్తున్నాయి. అంతేకాకుండా రైతుకు టమోటా పైరు కోత రెండు కోతులకే పంట వైరస్‌తో దెబ్బతింటున్నాయి. ప్రభుత్వ అధికారులు రైతులకు అండ దండగా నిలుస్తాము అంటున్న ఎక్కడ గ్రామాలలో రైతులకు టమోటా పైరుకు వచ్చిన వైరస్ పై తగు సూచనలు సలహాలు ఇవ్వడం లేదని రైతుల ఆవేదన చెందుతున్నారు. రోజురోజుకు టమోటా బాక్సులు రెటు పెరుగుతుందన్న రైతు దిగులు చెందుతున్నాడు.వ్యాపారస్తులు కూడా రైతు తోట దగ్గర బాక్స్ రేట్ 30 కేజీల ధర రూ 230 రూపాయలు ధరతో కొంటున్నారు.అదే బాక్స్ మార్కెట్ ధర రూ 300 రూపాయల నుండి రూ 400 రూపాయల వరకు పలుకుతుంది కానీ వ్యవసాయం పండించే రైతు వ్యాపారం చేస్తూ అదే రైతు దగ్గర తక్కువ కొనుగోలు చేయడం వ్యాపరస్తుల దగ్గర కమిషన్ రూపంలో తీసుకుంటూ రైతులకు మోసం చేస్తున్నారు.దీనిపై ప్రభుత్వం ఎక్కడ రైతులకు అండగా నిలవడం లేదని రైతు ఆవేదన చెందుతున్నారు.వనిపెంట సర్కిల్ ఏరియాలో రైతులు దగ్గర ఎలా తక్కువ ధర కొనాలో వ్యాపరస్తులు మాట్లాడుకోవడం.అక్కడినుండి ఎంత రేటు పెట్టాలో నిర్ణయించుకుండేది సమాచారం తీసుకుని రైతుల దగ్గర తక్కువ ధరకే కొనడం చేస్తుంటారని స్థానికుల సమాచారం. కొత్తిమీర వ్యాపారస్తులు ఇలాగే వ్యాపారాలు చేస్తూ ఆదాయాలు గడిస్తుంటారని రైతులకు ఎలాంటి మేలు చేకూర్చని రైతు ఆవేదన,ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎప్పటికప్పుడు రైతులకు సమాచారం మార్కెట్ ధర తెలియజేస్తూ పలు సూచనలు సలహాలు ఇవ్వాలని ప్రభుత్వాలు తెలియజేస్తున్న అవి ఎక్కడ జరగడంలేదని రైతులు తెలియజేశారు.

**విచ్చలవిడిగా నర్సరీలు ఏర్పాటు, నకిలీ విత్తనాలపై చర్యలు ఎప్పుడో?**

మైదుకూరు పోరుమామిళ్ల రోడ్డులో ఒనిపెంట వరకు విచ్చలవిడిగా నర్సరీలు ఏర్పడి వ్యాపారం చేస్తూ నకిలీ విత్తనాలతో రైతులను నట్టేట ముంచు తున్నారని రైతులు తెలియజేశారు.ఇప్పటికైనా నర్సరీల యజమానులు ఏ విత్తనాలు రైతులకు అమ్ముతున్నారో ప్రభుత్వ అధికారులు వ్యవసాయ అధికారులు రైతు భరోసా కేంద్రాల అధికారులు పర్యవేక్షణతో ఎప్పటికప్పుడు వారిపై చర్యలు చేపడుతూ రైతులకు నాణ్యత మొక్క అందేలా చేయాలని స్థానిక రైతులు ఆవేదన ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు చర్యలు చేప్పట్టాలని కోరుతున్నారు.

# ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్ వసతులను పరిశీలించిన సివి జయలక్ష్మి

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్‌లో వసతులు, పోలీస్ పెట్రోలింగ్ మెరుగు పరచాలని గుంతకల్ డివిజన్, ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ సివి జయలక్ష్మి తెలిపారు. గురవారం సివి జయలక్ష్మి ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్‌ను పరిశీలించారు. రైల్వేస్టేషన్ మాస్టర్, ప్రయాణికులతో, రైల్వే సిబ్బందితో చర్చించి వారి సమస్యలను, అరకొర వసతుల గురించి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో త్రాగునీరు వసతి పోవడాన్ని ఆమె తీవ్రంగా పరిగనించారు. రైలు రాకపోకల గురించి తెలిసే అనౌన్స్‌మెంట్ లేకపోవడాన్ని ఆమె ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెల్తానని తెలిపారు. రైళ్ల ప్లాట్‌ఫాంలు మారే విశయాన్ని ప్రయాణికులకు తెలిపే సౌకర్యం లేకపోవడం శోచనీయం అన్నారు. రెండవ ముంబైగా పేరుగాంచిన ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్‌లోని దుస్థితి గురించి ఉన్నతాధికారులకు తెలుపుతునానని అన్నారు. రాత్రి 10గంటలకు వచ్చిన రైలులో ప్రయాణించి ప్రయాణికులకు పూర్తిగా భద్రత లేకపోవడాన్ని ఆమె జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెల్తానని తెలిపారు. క్యాంటీన్‌లో వసతి లేకపోవడంతో కూడ ఆమె అధికారులను ఆరాతీశారు. రైల్వేస్టేషన్‌లో ఉండాల్సిన సిబ్బంది కొరతపై ఆమె స్టేషన్ మాస్టర్‌తో సంప్రదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్ని అన్ని రకాలుగా వసతులు ఏర్పాటుచేసేందుకు తాను కృషి చేస్తానని, ముందుగా తాగునీటి వసతిని తక్షణమే ఏర్పాటుచేసేందుకు కృషి చేస్తానని, మహిళా ప్రయాణికులకు భద్రత కోసం పోలీసు అధికారులతో మాట్లాడి రైలు రాకపోకల సమయాలలో పోలీసు పెట్రోలింగ్ వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. ప్రయాణీకులు ఏదైనా ఇబ్బందులు ఎదుర్కుంటే అక్కడే ఫిర్యాదు బాక్స్‌ను ఏర్పాటు చేసేలా, రైల్వే సెక్యూరిటి ఫోర్స్ లేకపోవడాన్ని ఆమె అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె గుంతకల్ రైల్వే డివిజన్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెల్తానని ఆమె తెలిపారు.



## జిల్లా మణిహారం

# వైఎస్ఆర్ క్రికెట్ స్టేడియం

## సీఎం జగన్ జన్మదిన సందర్భంగా స్టేడియం ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్

రాయచోటి రూరల్, డిసెంబరు 21, ప్రభాతవార్త

రాయచోటి అన్నమయ్య జిల్లాకు మణిహారంగా వైఎస్ఆర్ క్రికెట్ స్టేడియం నిలుస్తోందని వైఎస్ఆర్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం రాయచోటి పట్టణ సమీపంలోని నక్కలవాండ్ల పల్లె సమీపంలో నిర్మించిన వైఎస్ఆర్ పెవిలియన్ మరియు క్రికెట్ స్టేడియం జిల్లా కలెక్టర్ గిరీష, జేసీ ఫర్మాణ్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషాలతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్, జేసీలకు స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు ఘన స్వాగతం పలికారు. స్టేడియంలోని అన్ని విభాగాలను వారు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ స్టేడియం నిర్మాణమవుతుండడం హర్షణీయమన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పిచ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బిబీసీసీఐ తరుపున గోపీనాథ్ త్వరలో స్టేడియంను సందర్శించి ఫ్లడ్ లైట్ల ఏర్పాటు విషయంపై దృష్టి సారిస్తారన్నారు. స్టేడియంలో మరో పెవిలియన్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. రూ.70లక్షలతో వాకింగ్ ట్రాక్, గ్యాలరీ నిర్మాణాలు పూర్తవుతాయన్నారు. సీఎం జగన్, ఎంపీ మిథున్‌రెడ్డి, సీఎం కార్యదర్శి ధనుంజయరెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష, స్థానిక ప్రజలు గ్రామ పంచాయతీ మున్సిపల్ పాలక వర్గానికి, అడా అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టణం మరింత అభివృద్ధికి కృషి చేస్తున్నా మన్నారు. నగరవనం, శిల్పారామం, పట్టణంలో పలు పార్కులు, ప్రధాన రహదారులలో సర్కిళ్లు, సుందరీకరణ పనులను త్వరితగతిన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహ్మద్ ఖాన్, జడ్పీటీసీ వెంకటేశ్వరరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ ప్రభావతమ్మ, ఆంజనేయులు నాయుడు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్అండ్‌బీ ఈఈ సహదేవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, తహసీల్దార్ ప్రేమంత్‌కుమార్, కూడా వైస్ ఛైర్మన్ నందన్, ఆర్అండ్‌బీ ఈఈ సహదేవరెడ్డి, డీఈ వెంకట సుబ్బయ్య, ఏఈ గిరీశ్వర రావు, మున్సిపల్ డీఈ సుధాకర్ నాయక్, ఆర్ఐ మల్లికార్జున, కాంట్రాక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## నారా లోకేష్‌ను కలిసిన పోలి సుబ్బారెడ్డి

రాజంపేట అర్బన్, డిసెంబరు 21 ప్రభాతవార్త

రాజంపేట తెలుగుదేశం టిక్కెట్ ఆశిస్తున్న మాజీ మార్కెట్‌కమిటి ఛైర్మన్ పోలి వెంకటసుబ్బారెడ్డి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిశారు. యువగళం పాదయాత్ర అనంతరం నారా లోకేష్‌తో సుబ్బారెడ్డి కలిసి చర్చించారు. వీరి వెంట రాయచోటి టిడిపి నేత మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కూడా ఉన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి పార్టీని బలోపేతం చేయాలని యువనేత లోకేష్ ఆదేశించారని సుబ్బారెడ్డి పేర్కొన్నారు. లోకేష్ ఆదేశాల మేరకు నియోజకవర్గవ్యాప్తంగా పర్యటించి పార్టీ పురోభివృద్ధికి పాటు పడతానన్నారు. అధిష్టాన నిర్ణయమే శిరోధార్యమని పేర్కొన్నారు.



## జన విజ్ఞాన వేదిక మండల లెవెల్ సైన్స్ సంబరాలు

పోరుమామిళ్ల , డిసెంబరు 21 ప్రభాతవార్త :



పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు జన విజ్ఞాన వేదిక సంబరాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మొదటి బహుమతి టేకూరు పేట పాఠశాల, ప్రైవేటు విభాగంలో శ్రీవైష్ణవి ఇంగ్లీషు మీడియం, ద్వితీయ బహుమతి శ్రీ మహర్షి ఇంగ్లీషు మీడియం పాఠశాల ఎంపికైంది. కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఎంఈఎవో కాశయ్య, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు గఫార్,గుడిమె గుర్రయ్య పాల్గొన్నారు.

## బ్లెస్సడ్ బ్రయాన్ అనాధాశ్రమంలో జన్మదిన వేడుకలు

పోరుమామిళ్ల , డిసెంబరు 21 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 51వ పుట్టిన రోజు సందర్భంగా రంగసముద్రం పంచాయతీలోని బ్లెస్సడ్ బ్రయాన్ అనాధాశ్రమంలో రాష్ట్ర ఆహార కమిషన్ చైర్ పర్సన్ చిత్తా విజయ ప్రతాపరెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు గిరి ప్రణీత్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ అనేక సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అభివద్ది చేసిన జగన్‌మోహన్‌రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ టీసీ ముత్యాల ప్రసాద్, ఎంపీటీసీ మహబూబ్ పీరా, బాలుడు, చిన్నరాయుడు, కందయ్య, బాష పాల్గొన్నారు.

## విస్తృతంగా ప్రజలలోకి భారత్ సంకల్ప్ యాత్ర

బద్వేలు, డిసెంబరు 21 ప్రభాతవార్త



గత కొద్దిరోజులుగా నియోజకవర్గంలో జరుగుతున్న భారత్ సంకల్ప్ యాత్రను బీజేపీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే జయ రాములు ప్రజలలోకి విస్తృతంగా ప్రచా రం చేస్తున్నారు. గురువారం గానగపెంటలో భారత్ సంకల్ప్ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమె ్మల్యే జయ రాములును ప్రధాని నరేంద్రమోడీ దేశ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాఉ ప్రవేశపెట్టి నిరుపేద కుటుంబాలలో ఆశాజ్యోతిని వెలగించారన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసి సంకల్పయాత్ర ద్వారా ప్రతి కుటుంబానికి పథకాలు అందేలా చేయడమేకాకుండా లక్ష్యాన్ని తెలియజేసేందుకు చేపట్టిన ఈ వికసిత్ భారత్ సంకల్పయాత్ర నియోజకవర్గంలో విజయవంతంగా సాగుతుందన్నారు.

## రజక సంఘం మండల అధ్యక్షులుగా గురుమూర్తి

బ్రహ్మంగారిమఠం , డిసెంబరు 21 ప్రభాతవార్త



మండలంలోని రజకసంఘం నూతన మండల అధ్యక్షునిగా గురుమూర్తి ఎన్నికయ్యారు. గురువారం స్థానిక ఐదు రోడ్ల కూడలి నందు జగనన్న జన్మదిన వేడుకలలో భాగంగా ఈ ఎన్నిక జరిగింది. ఎంపీపీ వీరనారాయణరెడ్డి కేక్ కట్ చేసిన అనంతరం మండల రజకసంఘం అధ్యక్షునిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, జడ్పీటీసీ రామ గోవిందరెడ్డి, ఎంపీపీ వీర నారాయణరెడ్డి, మండలంలోని వైసీపీ నాయకులకు ధన్యవాదాలు తెలుపు తున్నా మన్నారు. ఈ సందర్భంగాగురుమూర్తి మాట్లాడుతూ రజక సంఘం తరపున తనను నియమించినందుకు వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

## విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించాలి

బ్రహ్మంగారిమఠం , డిసెంబరు 21 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని యోగి వేమారెడ్డి అన్నదాన సత్రం నందు మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు ప్రారంభమయ్యాయని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు కలివెల రాజ శేఖర్, ఎర్రంపల్లె ఆంజనేయులు తెలిపారు. వారు మాట్లాడుతూ టీముకు ముగ్గు చొప్పున మండలంలో నాలుగు టీములు, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల నుంచి 2 టీముల చొప్పున పాల్గొనగా విజేత దీప్తహైస్కూల్ విద్యార్థుల, ద్వితీయ స్థానంలో బాలుర జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. విశ్రాంత ఉపాధ్యాయులు చెన్నారెడ్డి, సుబ్బారెడ్డి చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి జన విజ్ఞాన వేదిక ఇలాంటి కార్యక్రమాలను అందించడం ద్వారా విద్యార్థులలోని భయాన్ని తొలగుతుందని పోటీ పరీక్షలలో పాల్గొనాలనే ఉత్సాహాన్ని కలిగిస్తుందని ఇలాంటి మరెన్నో సైంటిక్ కార్యక్రమాలను పిల్లల ముందుకు తీసుకురావాలని జన విజ్ఞాన వేదిక వారిని కోరారు. గెలుపొందిన విజేతలకు మెడల్స్‌తో పాటు జనవిజ్ఞాన వేదిక సర్టిఫికెట్లను అందజేశారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పోరుమామిళ్ల , డిసెంబరు 21 ప్రభాతవార్త

బద్వేలు పట్టణంలోని బిజి వేముల వీరారెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబి రాన్ని అవసరమైన వారు సద్విని యో గం చేసుకోవాలని పోరు మామిళ్ల మండల టీడీపీ అధ్యక్షులు నగిరి భైరవ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 24 వతేది ఆది వారం ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ రవికుమార్‌రెడ్డి, శాంతి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వ హించనున్నట్లు తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చందిన ప్రజలు ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారన్నారు. ఈ శిబిరంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు అన్ని రకాల పరీక్షలు చేసి 6 గంటల నుంచి కంటి ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రైతు బిడ్డ ఎస్ఐ పోస్టుకు ఎంపిక

– కర్నూలు జోన్‌లో 6వ ర్యాంక్ సాధించిన జ్యోతి

రామాపురం, డిసెంబరు 21, ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా రామాపురం మండలం కల్పనాయిని చెరువు కస్పాకు చెందిన ఎర్రాని జ్యోతి 2023 అక్టోబరు 10న రాసిన ఎస్సై ఉద్యోగాలలో కర్నూలు జోన్4 మహిళా కోటాలో 6వ ర్యాంకు (219 మార్కులు) సాధించినట్లు ఆమె తెలిపారు. జ్యోతి తల్లిదండ్రులు లక్ష్మీదేవి, సుబ్బరాయుడు వ్యవసాయ పనులు చేసు కొని జీవనం సాగించేవారు. ముగ్గురు ఆడపిల్లలు ఇద్దరు కుమారులున్నారు. వారిలో మూడో అమ్మాయి జ్యోతి ఎస్సైగా ఉద్యోగం సాధించి నట్లు వారు తెలి పారు. ఎస్సై ఉద్యోగం తమకు వచ్చినందుకు తల్లిదండ్రులతో పాటు గ్రామంలోని పెద్దలు జ్యోతిని అభినందించారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

మైదుకూరు డిసెంబరు 21,ప్రభాతవార్త

సియం జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా 98 డియస్సి బ్యాచ్ కు చెందిన ఉపాధ్యాయులు కె.వి రామక్రిష్ణ ఆధ్వర్యంలో మైదుకూరు మునిసిపల్ చైర్మన్ మాచనూరు చంద్రతో కలిసి శ్రీకృష్ణదేవరాయల కూడలిలో సియం చిత్రపటానికి పాలాభిషేకం చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామసాయి, గంగాధర్ రెడ్డి, నారాయణ రెడ్డి, పుల్లయ్య, రామక్రిష్ణ వైసిపి నాయకులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

కడప వైద్యవిభాగం, డిసెంబరు 21, ప్రభాతవార్త

ఏపీ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ ఆధ్వర్యంలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యులు, పీసీసీ మీడియా ఛైర్మన్ డా.నర్రెడ్డి తులసి ఒడ్డి, విశిష్ట అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, నగర అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కేక్‌కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లా డుతూ క్రిస్మస్ అనేది రెండు గ్రీకు పదాల కలయిక క్రిస్ అంటే క్రీస్తు, మస్ అంటే ఆరాదించడం. క్రిస్మస్ అంటే క్రీస్తును ఆరాదించడమన్నారు. ఏసుక్రీస్తు ఈ భూమి మీద 33 సంవత్సరాలు జీవించాడని ఆయన అనుసరించిన మార్గం సర్వమానవాళికి ఆదర్శమన్నారు. కార్యక్రమంలో మోపూరి వెంకట రమణారెడ్డి, కోటపాటి లక్ష్య, మధురెడ్డి, బ్రహ్మానందరెడ్డి, మామిళ్ల బాబు, ఖాదర్‌ఖాన్, కుళాయప్ప, కోపూరి శ్రీనివాసులు, ఆనంద్, గౌసియా, షేక్ నాగరాణి, గౌరీ, నరసింహారెడ్డి, మామిళ్ల నరసింహులు, పృధ్వీ, ఊర్మిళ, చాంద్‌బాషా, పఠాన్ మహ్మద్ అలీ ఖాన్, అబ్దుల్ రసూల్, వేణుగోపాల్, సూర్యం, అశోక్, ఉత్తన్న, అమర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జన్మదిన వేడుకలు

– 5వేల మందికి పైగా అన్నదానం

జమ్మలమడుగు, డిసెంబరు 21, ప్రభాతవార్త

జమ్మలమడుగు పట్టణంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 51వ జన్మదిన సందర్భంగా జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. క్యాంబెల్ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. 51 కేజీల కేక్ కటింగ్ చేశారు. అనంతరం 5వేల మందికి పైగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ శివమ్మ, హస్తకళలు విజయలక్ష్మి, రిషికేశవరెడ్డి, మార్బుల్ శీను, ఉప్పలపాటి యోబు, బోనం సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు అన్నదానం..

కడప కార్పొరేషన్, డిసెంబరు 21, ప్రభాతవార్త



అన్నం పరబ్రహ్మ స్వరూపమని నిరాశ్రయులకు అన్నదానం చేయడం మహా పుణ్య కార్యమని శ్రీసాయి యువజన సేవా సంఘం ఛైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తిరుమల టింబర్ డిపో వ్యవస్థాపకులు కీర్తి శేషులు కంచి వెంకట సుబ్బయ్య, 7వ వర్ధంతి సందర్భంగా గురువారం కడప లోని జడ్పీ కాంపౌండ్‌లోని పట్టణ నిరాశ్రయులకు వసతి గృహంలో అనాథ వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లా డుతూ తిరుమల టింబర్ డిపో వ్యవస్థాపకులు కీర్తి శేషులు కంచి వెంకట సుబ్బయ్య పది మంది భవిష్యత్తుకు బాటలు వేసిన గొప్ప మనసున్న వ్యక్తి అన్నారు. కుమారులు కంచి గోపికృష్ణ, కంచి సురేంద్రనాథ్ (సూరి) తండ్రికి తగ్గ తనయులుగా సేవాగుణం అందిపుచ్చుకున్నారు. కార్యక్రమంలో సాయిపేట శీను, శంకరాపురం సింధు, అప్ప, సుబ్బరాయుడు, రవి, మాధవిరెడ్డి, నిరాశ్రయుల వసతి గృహ నిర్వాహకులు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జనరంజక పాలన

కడప కార్పొరేషన్, డిసెంబరు 21, ప్రభాతవార్త



రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గీయు లకు ఎంతో మేలు జరుగుతోందని ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. సంక్షేమ ఫలాలు అర్హులైన వారికి అందుతున్నాయని కొనియాడారు. వైసీపీ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి రహీం ఆధ్వర్యంలో ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా కడప నగరంలోని జడ్పీ ఎదుట పేదలకు అన్నదానం నిర్వహించారు. సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి, మేయర్, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. వైసీపీ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి రహీం మాట్లాడుతూ జగన్ పాలనలో అందరికీ సమన్యాయం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ కార్పొరేషన్ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ కార్పొరేషన్ ఛైర్మన్ సునీల్‌కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, వైకాపా సీనియర్ నాయకుడు అఫ్జల్‌ఖాన్, జమాల్‌వలీ, నగర అధ్యక్షుడు సుబ్బారెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో అంగన్‌వాడీల నిరసనలు

కడప కార్పొరేషన్, డిసెంబరు 21, ప్రభాతవార్త



కడప జిల్లా వ్యాప్తంగా గత 10 రోజులుగా అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మె చేస్తున్నారు. గురువారం కడప నగరంలోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు వినూత్నరీతిలో నిరసనలు తెలిపారు. పొర్లుదండాలు, చెవుల్లో పూలు పెట్టుకొని పాటలు పాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినా దాలు చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి స్పందించి రూ.26వేలు జీతాలు పెంచాలని కోరారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని అమలు చేయా లని డిమాండ్ చేశారు.

## అధ్యాపకుల సంఘం రాష్ట్ర కౌన్సిలర్‌గా కృష్ణారెడ్డి, మహిళా సెక్రటరీగా అల్తాఫ్ భాను

రాయచోటి రూరల్, డిసెంబరు 21, ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం అధ్యాపకుల సంఘం అన్నమయ్య జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులంతా కలిసి రాయచోటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చరిత్ర అధ్యాపకుడుగా పనిచేస్తున్న కృష్ణారెడ్డిని అధ్యాపకుల సంఘం రాష్ట్ర కౌన్సిలర్‌గా ఎన్నుకున్నారు. ములకల చెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హిందీ అధ్యాపకురాలుగా పని చేస్తున్న అల్తాఫ్ భానును మహిళా సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యాపకుల బదిలీల కారణంగా సంఘంలో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయడం కోసం కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించి సమస్యలపై చర్చించడంతో పాటు వారి ఇరువురిని అధ్యాపకుల సంఘంలోకి నూతనంగా తీసుకున్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నాగ సురేష్, కార్యదర్శి రమణయ్య, ఉపాధ్యక్షులు రగురామయ్య, జోనల్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

## సీఎం జగన్ జన్మదిన వేడుకలు

ఓబులవారిపల్లె, డిసెంబరు 21, ప్రభాతవార్త



రైల్వేకోడూరు నియోజక వర్గం లో ఐదు మండలాల్లో సీఎం జగన్ జన్మదిన వేడుకలు కనుల పండువగా జరిగాయి. గురువారం రైల్వేకోడూరు పట్టణంలో వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో జగన్ జన్మదిన వేడుకలు కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, కొల్లం గంగిరెడ్డి, రెడ్డిసాయి కిషోర్‌రెడ్డి, సీడీ నాగేంద్ర, మండల నాయకురాలు సాయి కృష్ణారెడ్డి, మల్లి, ఈశ్వరయ్య, పీరయ్య, వేమన వర్మ, గల్లా శ్రీనివాసులు, ఓబులవారిపల్లె కార్యకర్తలు, నాయ కులు పాల్గొన్నారు.

## జెడ్‌హెచ్‌డీసీ భూములు అర్హులకు అందేలా చూడాలి

– బోగస్ ఆన్‌లైన్లను తొలగించాలి

ఓబులవారిపల్లె, డిసెంబరు 21, ప్రభాతవార్త



ఓబులవారిపల్లె మండలంలో ఉన్న చిన్నఓరంపాడు పంచాయతీలో ఉన్న జెడ్‌హెచ్‌డీసీ భూములు పెద్ద ఓరంపాడు జెడ్‌హెచ్‌డీసీ భూములు అర్హులకు అందేలా చూసి బోగస్ ఆన్‌లైన్ డికేటీ పట్టాలను రద్దు చేసి నిరుపేదలైన అర్హులకు ఎక్కడా భూమి లేని వారికి భూ పంపిణీ జరిగేలా చూడాలని గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు పఠుల్లారెడ్డితో సీపీఐ ఎంఎల్ లేబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు గుజ్జులరమణయ్య, లిబరేషన్ ఏరియా కార్య దర్శి సిగి చిన్నయ్య మాట్లాడుతూ ప్రభుత్వ భూములు పెద్దలు స్వాధీనంలో ఉండి కొంత మంది భూ ఆక్రమణలు కబంధ హస్తాలలో దాపిరితమై అడ్డగోలుగా విక్రయాలు జరుగుతున్నాయని పేదలకు అందేలా జిల్లా కలెక్టర్ గిరీష చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సీఐలుగా పదోన్నతి జాబితాకు 31 మంది ఎస్సైలు ఎంపిక

కడప క్రైం, డిసెంబరు 21, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సైలుగా పని చేస్తున్న వారిలో వివిధ బ్యాచ్‌ల వారికి సీఐలుగా పదోన్నతులకు సిఫారసు చేస్తూ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రాయలసీమ పరిధి జోన్–4లో 150 ఎస్సై లకు సీఐలుగా పదోన్నతులు కల్పించేందుకు జాబితాను సిద్ధం చేశారు. వైఎస్ఆర్ అన్నమయ్య ఉమ్మడి జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో పని చేస్తున్న 31 మంది ఎస్సైలకు పదోన్నతి అవకాశం లభించింది. వైఎస్ఆర్ జిల్లాలో 24 మంది అన్నమయ్య జిల్లాలో ఏడుగురు ఉన్నారు. వీరు కాక వివిధ ప్రత్యామ్నాయ శాఖలలో పని చేస్తున్న వారు కూడా కొందరిని ఈ జాబితాలో ఎంపిక చేశారు. ఈ జాబితా మేరకు త్వరలో వీరిలో అర్హులైన వారికి సీఐలుగా పదోన్నతులు కల్పించనున్నారు.

## ఘనంగా సిఎం జన్మదిన వేడుకలు

ఖాజీపేట, డిసెంబరు 21, ప్రభాతవార్త:



వైయస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రాచమల్లు రవిశంకర్ రెడ్డి ఖాజీపేట మండలంలోని ముళ్లపాక సమీపంలో ఉన్న పునీత్ లారెన్స్ అనాథ ఆశ్రమం నందు జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో పుట్టిన రోజు కేకుని కట్ చేసి అవ్వాతాతలకి బట్టలు పంచిపెట్టిన అనంతరం విందు భోజనాన్ని ఏర్పాటు చేసి దగ్గరుండి ఆయన చేతులతో వడ్డించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు వారధి జగనన్న ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని రాష్ట్ర ప్రజలందరూ కోరుకుంటున్నారని ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల మనసుల్లో జగనన్నకి సుస్థిర స్థానాన్ని ఏర్పరిచాయని కొనియాడారు.

## మహిళా రైతులకు శిక్షణ

ఖాజీపేట, డిసెంబరు 21, ప్రభాతవార్త:



ఖాజీపేట మండల సమాఖ్య వ్యవసాయము ప్రకృతి పద్ధతిలో పంటలను పండించుకునే మోడల్స్ గురించి క్షేత్ర సందర్శన విధానము ఎస్ హెచ్ జి మహిళలకు, మహిళ రైతులకు శిక్షణ ఇచ్చే విధానములో ఐ.సి.ఆర్.పి ప్రకృతి వ్యవసాయ సహాయకులు వివరించారు.ఇవి అన్నీ కూడా మోడల్స్‌గా అంతటా పంటలు పండించే విధానం కషాయల సహాయముతో చీడ పీడల నివారణలో భాగముగా వీటిని సం రక్షించుకొవచ్చును పజల ఆరోగ్యాం మొక్కల ద్వారా మంచి ఆహార ఉత్పత్తులను పొందడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగు తుంది. మొక్క జొన్న, సొద్దలు, వంగ మొక్కలు, బటానీ, క్యారట్, బీట్రూట్, అనప కాయలు, బెండ, అంచెలు విధానములో పొలము చుట్టూ ఏపుగా పెరిగి మొక్కల్ని పెంచుకుని మరియు కాకర,బీర వంటి తీగ జాతి మొక్కలు వేసుకుని వాటికి ఆశించే క్రిమి కీటకాలు లింగ ఆకర్షణ బట్టలు పెట్టి సస్యరక్షణలో కాపాడటం మొక్కకు మొక్కకు ఎడము ఉంచడం వాటి మద్యలో బంతి పూలవంటి మొక్కలను వేయటం వల్ల పూవులు పిందే రాలి పోకుండా కాపాడటానికి ఉపయోగ పడటం. చెండుమల్లి ఇవి సహాయ పడటం చేస్తాయి అని తెలిపారు. మండల సమాఖ్య కార్యదర్శి ఈసీ సబ్యులు, గ్రామ సంగాల సభ్యులు, ముత్తులూరుపాడు గ్రామానికి వెళ్లి రైతులను పొలములో కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో సిసి లు ఎపీఎం వెంకట రమణ రాజు ప్రకృతి వ్యవసాయము అడిషనల్ డిపియం వసంతకుమారి పాల్గొన్నారు.

## జగన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందాం

వైయస్ఆర్సిపి రాష్ట్రకార్యదర్శి రాచమల్లు రవిశంకర్‌రెడ్డి

మైదుకూరు డిసెంబరు 21, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని 2024లో మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని వైయస్ఆర్సిపి రాష్ట్రకార్యదర్శి రాచమల్లు రవిశంకర్ రెడ్డి పెర్కొన్నారు, గురువారం వైయస్ జగన్ మోహన్ రెడ్డి 51వ జన్మదినం సంధర్భంగా మైదుకూరు నియోజకవర్గంలోని మార్కెట్ కూడలిలో కేక్ కట్ చేయడం జరిగింది, తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, నియోజకవర్గంలోని క్రిష్టియన్ పాళెం, గడ్డమాల వాడలో ప్రజల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి మూడు వందల మందికి పైగా మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది, జగన్ మోహన్ రెడ్డి సియం కావా లని సియస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేయడం జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం మరింత అభివృద్ధి చేందాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్ మోహన్ రెడ్డి వస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు,కార్యక్రమంలో వైఎస్సార్సిపి కార్యకర్తలు మణి,రమేష్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడీల భిక్షాటన

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త



ప్రభుత్వం 10రోజుల నుంచి సమ్మె చేస్తుంటే సమస్యలు పరిష్కరించకుండా వారిని చర్చలకు పిలిచి వారి జీతాల విషయం మాట్లా డకపోవడం బాదాకర మని పట్టణంలోని రూరల్ అండ్ అర్బన్ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు గురువారం భిక్షాటన చేశారు. నేటి నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా జీతాలు కావాలని ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం దానికి వ్యతిరేకంగా పనిచేస్తుందని అన్నారు. ఈ బిక్షాటనలో ఏఐటీయూసీ, సీఐటీయూ మరియు అర్బన్ అంగన్వాడీ టీచర్లు సుబ్బలక్ష్మి, గీత, నాగలక్ష్మి, విజయ, సునీత, రాజీ అంగన్వాడీ టీచర్లు పెద్దఎత్తున పాల్గొన్నారు. వీరికి మద్దతుగా ఐద్వా నాయకులు జిల్లా కార్యదర్శి ముంతాజ్, పట్టణ కార్యదర్శి వెంకటసుబ్బమ్మ, సర్వేశ్వరి, రాములమ్మ, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి సల్మాన్, సీఐటీయూ కార్యదర్శి సత్యనారయణ పాల్గొన్నారు. అంగన్వాడీల నిరసన కార్యక్రమానికి ప్రొద్దుటూరు టీడీపీ నేతలు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సతీమణి మౌనిక, హరిత పాల్గొన్నారు.

## కెఓఆర్ఎం కాలేజీలో వారం రోజులు పిసిబి డిజైన్‌పై వర్క్‌షాప్



కడప డిసెంబర్ 21, ప్రభాతవార్త

నగరములోని స్థానిక కే ఓ ఆర్ ఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ నందు వారం రోజులపాటు పి సి బి డిజైన్ పై ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఏపీ ఎస్ ఎస్ డి సి వారి ఆధ్వర్యంలో ఇండస్ట్రీ ట్రైనర్స్ ఉమామహేశ్వరరావు కుల్దీప్ రెడ్డి గారు వారం రోజులపాటు వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగముగా ట్రైనర్స్ మాట్లాడుతూ పి సి బి డిజైన్ పై వారం రోజులపాటు ప్రాక్టికల్ గా వర్క్ షాప్ నిర్వహి చడం జరుగుతుందని తెలియజేశారు. కాలేజీ ప్రిన్సిపల్ జి లావణ్య మాట్లాడుతూ పిసి బి డిజైన్ ఇండస్ట్రీ ప్రాముఖ్యతను విద్యార్థినీ విద్యార్థులకు వివరిస్తూ కే ఓ ఆర్ ఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఎల్లప్పు డూ విద్యార్థులకు ఇండస్ట్రీ రిక్వైర్మెంట్స్ అందించడానికి కాలేజీ కరస్పాండెంట్ మరియు సెక్రటరీ లిఖితా రెడ్డి తమ సహాయసహకారాలను అందించ డానికి ముందు అడుగులో ఉంటారని తెలియ చేశారు. ఇందులో భాగంగా ఈసీ ఈ విభాగ అధిపతి చంద్రకళ, రెడ్డి ప్రసన్న, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ రెడ్డి మురళి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ తులసి కృష్ణ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్లు అరెస్ట్

ముద్దనూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి

ముద్దనూరు మండలంలోని వేర్పుచెల్ల గ్రామం వద్ద గంగమ్మ దేవాలయం సమీపంలో కంపచెట్లలో ఆరుగురు జూదం ఆడుతున్నట్లు ఎస్ఐ చంద్రమోహన్‌కు సమాచారం రాగ తమతోటి సిబ్బందితో కలిసి జూదం ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. వారి వద్ద నుండి 52పేక ముక్కలు, 7100రూపాయల నగదు స్వాధీన పరుచుకొని వీరిలో ముగ్గురు ముద్దనూరు టౌన్‌కు చెందినవారు ఆర్‌జి పల్లె అని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ చంద్రమోహన తెలిపారు.

## ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సాకే నారాయణ స్వామి

ప్రొద్దుటూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త:



ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సువర్ణరాజు మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షు లుగా దాసరిగాళ్ల రాజేశ్వరిని నియమించినట్లు సుధాకర్ మాదిగ తెలిపారు. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సాకే నారాయణ స్వామిని నియమించామన్నారు. ఈ సంధర్భం గా సుధాకర్ మాదిగ మాట్లాడుతూ 2024 జనవరి 20న కడప మున్సిపల్ మైదానంలో జరగబోవు మాగితల రాజకీయ సమన్యాయ సభకు మాదిగలంత ఏకమై తరలి వచ్చే విధంగా కృషి చేసి బహిరంగా సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ప్రతి రాజకీయ పార్టీ మాదిగలను రాజ్యాంగ పదవులలో సముచిత స్థానం కల్పించడమే కాకుండా ఎమ్మెల్యే, ఎంపీలుగా పోటీ చేసేందుకు సమానంగా అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## జగన్ జన్మదినం సందదర్భంగా అన్నదానం

ప్రొద్దుటూరు డిసెంబర్ 21, ప్రభాతవార్త:



సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ఆదేశాల మేరకు గురువారం స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాల్ దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బారీ కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం దాదాపు 1500మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్‌రెడ్డి, 19వ వార్డు కౌన్సిలర్ మునీర్, ఎమ్మెల్సీ సోదరుడు ఆర్.ప్రసాద్, వెల్లాల భాస్కర్, పొట్టు లక్ష్మిరెడ్డి, కల్లూరు ప్రసాద్‌రెడ్డి,ఘంటసాల శ్రీనివాసులు, దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డి, బద్వేలు వాసు, చిలకల కృష్ణారెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ జన్మదిన వేడుకలు



ప్రొద్దుటూరు డిసెంబర్ 21, ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగాగా గురువారం ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ముందుగా దక్షిణ కాశీగా పిలువబడే రామేశ్వరంలో వెలసిన శ్రీముక్తి రామలింగేశ్వర స్వామిని దర్శించి ఎమ్మెల్యే రాచమల్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోములవారిపల్లె జగనన్నా కాలనీలో సొంతింటి కల సాకారం చేస్తూ సుమారు 1000ఇళ్లను ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి లబ్దిదారులకు అందించారు. అనంతరం తాత్కాలిక నూతన కూరగాయల మార్కెట్‌లో వ్యాపారులకు గుర్తింపు కార్డులను పంపిణి చేశారు. అనంతరం స్థానిక మున్సి పల్ మైదానంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు అవసరమైన పరికరాలను అందించారు. అవయవ దానశిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం నాడునేడు మనబడి పథకం ద్వారా రూ.2కోట్లతో శ్రీ ఊటుకూరు వీరయ్య మున్సి పల్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులను, విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సి పల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, రాష్ట్ర వైసీపీ అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, అధ్యక్షులు సానబోయిన శేఖర్‌యాదవ్, కౌన్సిలర్లు వరికూటి ఓబుల్‌రెడ్డి, వై.జయంతి, గుర్రం లావణ్య, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పడిగాల దస్తగిరి, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్‌మాదిగ మరియు తాత్కాలిక నూతన కూరగాయల మార్కెట్ కమిటీ సభ్యులు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



ముద్దనూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 51వ జన్మది నోత్స వాన్ని పురస్కరించుకొని గురువారం నాడు ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గుర్రప్ప, మండల వైసీపీ నేత నవ జ్యోత్ రెడ్డి, మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేష్, శంకర్‌రెడ్డి, గోపాల్, రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యలో ముందుండాలన్నదే సీఎం ముఖ్య ధ్యేయం

– రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ తిమ్మారెడ్డి

కలికిరి, డిసెంబరు 21, ప్రభాతవార్త:



రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత విద్యార్థినీ విద్యార్థులు విద్యలో ముందుండాలని వారికి మంచి భవిష్యత్తు అందించాలన్నదే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి అన్నారు. కలికిరి ఇందిరమ్మ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో మండలంలోని పది పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన 420 ట్యాబ్‌లను నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూర్‌జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, కలికిరి మండలం వైసీపీ కన్వీనర్ రమేష్‌కుమార్, మండల ప్రత్యేక ఆహ్వానితులు కలికిరి ఎంపీటీసీ బోగేష్, కలికిరి పంచాయతీ వార్డు మెంబర్ వేంపల్లె ఖాదర్‌బాషా, కలికిరి మండలం వేంపల్లె మైనార్టీ నాయకుడు వేంపల్లె బావాజీ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పోస్టర్ ప్రజెంటేషన్‌లో గురుచరణ్ ప్రతిభ

బి.కొత్తకోట, డిసెంబరు 21, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా స్థాయిలో జరిగిన కౌశల్ పోటీలలో బి.కొత్తకోట మండలం గట్టు హైస్కూలు విద్యార్థి గురుచరణ్ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సాధించిన విజయాలు అనే అంశం మీద పోస్టర్ ప్రజెంటేషన్‌లో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. గురుచరణ్ డిసెంబరు 30వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి కౌశల్ పోటీలలో పాల్గొననున్నట్లు హైస్కూలు హెడ్ మాస్టర్ లలిత కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలకు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు భాస్కర్ ఆధ్వర్యంలో వరుసగా రెండో మారు గురుచరణ్ తన ప్రతిభను చాటడం ఇందుకు సహకరించిన ఉపాధ్యాయుడు భాస్కర్ చేసిన కృషి పాఠశాలతో పాటు మండలానికి ఆదర్శంగా నిలిచినట్లు కొనియాడారు. ఎంఈవోలు రెడ్డిశేఖర్, భీమేశ్వరాచారీలు అధ్యాపక బృందం మాట్లాడుతూ గురు చరణ్ కనబరిచిన ప్రతిభ ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకమని ప్రతి విద్యార్థి గురుచరణ్‌ను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో విద్యతో పాటు పరిజ్ఞానానికి సంబంధించిన అంశాలలో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆడుదాం ఆంధ్రను సమిష్టిగా విజయవంతం చేద్దాం

– స్పెషలాఫీసర్ సందప్ప

తంబళ్లపల్లె, డిసెంబరు 21, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడుదాం ఆంధ్ర క్రీడల కార్యక్రమాన్ని సమిష్టిగా విజయవంతం చేద్దామని స్పెషలాఫీసర్ జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప పిలుపునిచ్చారు. గురువారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహణపై స్థానిక జడ్పీ హైస్కూల్లో అధికారులతో క్రీడా ప్రాంగణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని 12 సచివాలయాల పరిధిలో జరిగే ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. వీరు మండల స్థాయిలో పాల్గొంటారన్నారు. సచివాలయ పరిధిలో జరిగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ పాల్గొని శారీరకంగా మానసిక ఉల్లాసం పెంపొందించడానికి అధికారులు సహకరించాలన్నారు కార్యక్రమాల నిర్వహణలో సచివాలయ ఉద్యోగులతో పాటు పాఠశాలల అధ్యాపకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు, తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ సమీక్షలో ఎంపీడీవో సురేంద్రనాథ్, ఎంఈవో త్యాగరాజు, హెడ్మాస్టర్ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్యాబ్‌లతో విద్యార్థుల్లో సంపూర్ణ పరిజ్ఞానం

– ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి

తంబళ్లపల్లె, డిసెంబరు 21, ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు సైతం పరిజ్ఞానంలో ఉన్నత స్థాయికి చేరాలనే ఉద్దేశంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పంపిణీ చేసిన ట్యాబ్‌లు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి సూచించారు. గురువారం ఎంఈవోలు త్యాగరాజు, నాగసుబ్బరాయుడుల ఆధ్వర్యంలో మండలంలోని తంబళ్లపల్లె, గోపిదిన్నె, కోసువారిపల్లె, కోటకొండ, యూపీ స్కూల్లోతో పాటు మోడల్ స్కూల్‌లలో 170 మంది 8వ తరగతి విద్యార్థులకు సంబంధిత ప్రజా ప్రతినిధులు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. విద్యార్థులు ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వైస్ ఎంపీపీ కోటిరెడ్డి, కరీం, సర్పంచులు శ్రీనివాసులు, సుధాకర్‌రెడ్డి, విజయలక్ష్మి, తాళ్ల అరుణ, ఎంపీటీసీలు, సరోజమ్మ, కవిత, శ్యామల, మాజీ సర్పంచ్ రామ్మూర్తి, ఆర్బీకే చైర్మన్ రెడ్డి మల్‌రెడ్డి, స్కూలు కమిటీ చైర్మన్‌లు సురేష్, సలీం, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగన్ సంక్షేమ పథకాలే వైసీపిని గెలిపిస్తాయి

పెద్దమండ్యం డిసెంబర్ 21 ప్రభాతవార్త



జగన్ ఈనాలగన్నర సంవత్సరాలలో చేజిన అబివృద్ధి సంక్షేమపథకాలే జగన్‌ను మళ్ళీసిఎంను చేస్తాయని ఎంపిపిపూర్ణచంద్రికా రమేష్ అన్నారు. గురువారం జగన్‌పుట్టినరోజును పెద్దమండ్యం బస్టాండ కూడలిలో కార్యకర్తలు, అబిమానులు వాలంటీర్లు, సచివాయసిబ్బంది, వైసీపినాయకులు, సర్పంచులు, వెలుగుసిబ్బంది ఎంపిటీసీలమధ్య కేక్‌కట్‌చేసి ఘనంగా జరుపుకున్నారు. మళ్ళీజగన్‌ను గతంలో మెజార్టీకంటే ఇంకాఅధికమెజార్టీతో గెలిపించాలని నాయకులుకోరారు. పార్టీల కతీతంగా సంక్షేమపథకాలు అందించిన ఘనతజగన్‌దేనని జగన్‌మరిన్నిపుట్టిన రోజువేడుకలు జరుపుకోవాలని కోరారు. ద్వారకనాథరెడ్డి న్యాయకత్వం, పెద్దిరెడ్డి మిథన్‌రెడ్డిల న్యాయకత్వం వర్దిల్లాలని నినాదాలు చేశారు.

# ఎస్ఐగా ఎంపికైన అడవిచెరువు యువకుడు



మొలకలచెరువు, డిసెంబర్ 21 ప్రభాతవార్త : ములకలచెరువు మండలం సోంపల్లి గ్రామ పంచాయితీ, అడవిచెరువు గ్రామం బోరెడ్డిగారిపల్లె ఎస్‌సి కాలనీకి చెందిన గంట్ల శ్రీకాంత్ ఎస్ఐగా ఎంపికయ్యారు. పోలీసరిక్రూట్మెంట్ నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించాడు. ఇటీవల విడుదలైన పరీక్షాఫలితాల్లో 221 మార్కులు సాధించిన శ్రీకాంత్ ఎస్ఐ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఎంపికైన శ్రీకాంత్‌ను పలువురు అభినందించారు.

# 3300 ఇంటి పట్టాలు పంపిణీకి రంగం సిద్ధం

పీలేరు, డిసెంబరు 21 ప్రభాతవార్తః

పట్టణంలోని ఏపీఐఐసీ లేఅవుట్‌లో 3300 మంది లబ్దిదారులకు ఇంటి పట్టాలు ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా శని, ఆదివారాల్లో పంపిణీకి సిద్దం చేసినట్ల ఎంపీపీ సతీష్‌రెడ్డి, తహశీల్దారు ధనుంజయులు తెలిపారు.

# ఘనంగా సిఎం జగన్ జన్మదిన వేడుకలు

అన్నదానాలు, రక్తదాన శిబిరాలు, కేక్‌కటింగ్‌లు

మదనపల్లె, డిసెంబర్ 21 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 51వ జన్మదిన వేడుకలు గురువారం పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా స్వగృహం వద్ద మున్సిపల్ వైస్‌చైర్మెన్‌లు, కౌన్సిలర్లు, నాయకులు కేక్‌కట్‌చేసి పంచిపెట్టారు. జన్మదిన వేడుకలకు హాజరైన వారికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వైస్‌ఛైర్మెన్‌లు జింకాచలపతి, నూర్‌అజాం, మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదలు, విద్యార్థులు, వృద్దులు, వివిధ కులవృత్తుల వారికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు పదికాలాలు పాటు జరుపుకోవాలని ఆకాక్షించారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా రక్తదానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఆర్‌వి.శివారెడ్డి, ఎస్‌వి.రమణ, ఖాజా, మేస్త్రీ శ్రీనివాసులు, బేబివెల్కం చంద్రశేఖర్, కోఆప్షన్ సభ్యులు శారదారెడ్డి, వైసిపి నాయకులు తట్టి శ్రీనివాసులురెడ్డి, గుండ్లూరు రఫి, షరీప్, ఇర్షాన్‌ఖాన్, నాగరాజు, సుధాకర్ పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్‌హాలు నందు ఛైరెపర్సన్ మనూజారెడ్డి కేక్‌కట్ చేసి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదే విధంగా రూరల్ మండలంలో ఎంపిపి వెలుగు రెడ్డమ్మ చంద్రా ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి సోదరుడు జయదేవరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్.జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కౌన్సిలర్ గిరిజాసాయిశేఖర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సమ్మెకు అండగా జనసేన నాయకులు

మదనపల్లె, డిసెంబర్ 21 ప్రభాతవార్త :



సమస్యలపై గత పదిరోజులుగా అండన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మెకు మదనపల్లె జనేసేన పార్టీ నాయకులు మద్దతుగా సమ్మెలో పాల్గొన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంగారపు స్వాతి, నియోజకవర్గ నాయకులు శ్రీరామరామాంజనేయులు గురువారం అంగన్‌వాడీలు చేపడుతున్న సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీల కార్యకర్తల సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందారన్నారు. న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం వారు చేస్తున్న సమ్మెపై ప్రభుత్వం స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన పార్టీలు సంయుక్తంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అందరికి న్యాయం జరిగేలా చేకూర్చుతామని పవన్‌కళ్యాణ్ భరోసా ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు దారం అనిత, జగదీస్, గ్రానైట్‌బాబు, ధరణి, కిరణ్‌కుమార్‌రెడ్డి, గంగాధర్, యాసిన్, శేఖర్, జగదీష్, జంగాలగౌతం, రాజారాడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిటి కళాశాల డెవలప్‌మెంటు కౌన్సిల్ సమావేశం

మదనపల్లెక్రైం, డిసెంబర్ 21 ప్రభాతవార్త :



పట్టణంలోని బిసెంట్ థియోసాపికల్ కళాశాల చారిత్రాత్మకమైన కళాశాల ప్రభుత్వంలోకి విలీనం అయిన తరువాత మొట్టమొదట సమావేశం కళాశాలలోని సిపిడిసి ఆధ్వర్యంలో గురువారం జరిగింది. డాక్టర్ జి.ఆనందరెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో విదత్యాప్రామాణిక నిర్ధేశాల మేరకు అధ్యాపకులతో, పట్టణంలోని వివిధ రంఅలకు చెందిన ప్రముఖులతో సిపిడిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన సభ్యులకు కళాశాల స్వాగతం పలికింది. కళాశాలలో యూజి, పిజి కోర్సులు ఏర్పాటు గురించి ఠాగూర్ రూమ్ నవీకరణ, కళాశాల ప్రగతితో ముడిపడిన ఇతర విద్యాసంబంధమైన పరిపాలనా, అభివృద్ధి సంబంధమైన అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. కళాశాల పూర్వవైభవాన్ని తిరిగి తీసుకురావడానికి కళాశాలలో విద్యార్థుల ప్రవేవ్రాల సంఖ్య పెంచాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.

# జిల్లా ఆసుపత్రిలో క్రిస్మస్ వేడుకలు

అడ్డుకొన్న బిజెపి నాయకులు

మదనపల్లెక్రైం, డిసెంబర్ 21 ప్రభాతవార్త :



మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను సిబ్బంది జరుపుకోవడం వివాదంగా మారింది. ఆసుపత్రిలో మతపరమైన పనులు చేపట్టరాదన్న నిబంధనలను సిబ్బంది విస్మరించి క్రిస్మస్ ముందస్తు వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలుసుకొన్న బిజెపి, ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి హిందూచైతన్య వేదిక నేతలు బాలాజి, సుభాస్, మక్కినేని వేణుగోపాల్, బండి ఆనంద్, కోసూరి భవాని తదితరులు జిల్లా ఆసుపత్రికి చేరుకొని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో అన్యమత ప్రచారం జరుగుతుండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ సాంస్కృతి సాంప్రదాయాలను కాలరాయడానికి ఇలాంటి మతపరమైన చర్యలు చేపట్టడం హేయమైన చర్య అన్నారు. ఈ విషయమై జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ పద్మాంజలిదేవి దృష్టికి సమస్యను తీసుకెళ్ళడంతో విచారణ చేపట్టి సంబంధింత సిబ్బందికి చార్జ్‌మెమోలు జారీ చేస్తామని హామి ఇచ్చారు. ఇలాంటి తప్పిదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకొంటామన్నారు.

# ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

మొలకలచెరువు, డిసెంబర్ 21 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన మొలకలచెరువులో వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యులు రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. స్తానిక ఎంపిడిఓ కార్యాలయం నుంచి మూడు రోడ్ల కూడలి వరకు బాణసంచా పేల్చుతూ తన అనుచర వర్గంతో ర్యాలీగా వచ్చి భారీ కేక్‌కట్ చేసి నాయకులు, కార్యకర్తలు తినిపించుకొన్నారు. దీంతో జగన్ పుట్టిన రోజు సందర్బంగా వేలాదిమందికి అన్నదానం నిర్వహించారు. ఈసందర్బంగా మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని తెలిపారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిని ఎదుర్కునే సత్తా లేదని ఆయన కొనియాడారు. కేవలం ద్వారకనాథ్‌రెడ్డి ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి పనులు చాలా ఉన్నాయన్నారు. 40ఏళ్ళ అభివృద్ధిని చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల ప్రజాప్రతినిధులు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశికి ముస్తాబవుతున్న ఆలయాలు

రామసముద్రం, డిసెంబర్ 21 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని పలు ఆలయాలు వైకుంఠ ఏకాదశికి ముస్తాబవుతున్నాయి. శనివారం జరిగే వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త భాస్కర్‌గౌడ్ తెలిపారు. గురువారం విలేకర్లతో ఆయన మాట్లా డుతూ 23న ఉదయం అభిషేకం, ఉత్తరప్రవేశ ద్వార దర్శనం భక్తాదులకు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది వైకుంఠ ఏకాదశికి లక్ష్మీజనార్థన్‌స్వామి దర్శనార్థం పలు రాష్ట్రాల నుంచి వచ్చి భక్తులు మొక్కులు తీర్చుకొంటారు.

# అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులకొట్టించి ప్రభుత్వమే నేరపూరిత చర్యలకు పాల్పడుతుంది

టీఎల్ కార్యదర్శి వెంకటేష్

పీలేరు, డిసెంబరు 21 ప్రభాతవార్తః



అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మెలో భాగంగా గురువారం 10వ రోజు ఆర్టీసీ బస్టాండు కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ ఆయాలకు రోజుకు రూ.216లు, టీచర్లకు రూ.383లు జీతం ఇస్తూ పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచమంటే ప్రభుత్వం నిరాకరించడం దారుణం. ఎన్నికలకు ముందు తెలంగాన కంటే ఎక్కువ వేతనాలు ఇస్తానని హామీ ఇచ్చారు. నేడు హామీని అమలు జరపమంటే సమ్మెను విచ్చిన్నం చేయడానికి ప్రయత్నించడం శోచనీయం. ప్రతిరోజు ప్రతి నెల నిత్యావసరాలు, వంటగ్యాస్, పెట్రోలు, విద్యుత్ తదితర చార్జీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోవడం గర్హనీయం. సీఎం హెలికాప్టర్‌లో విహరించడానికి సొమ్ముంది. కానీ పేద అంగన్‌వాడీలకు వేతనాలు పెంచడానికి నిధులు లేవని చెప్పటం సిగ్గుచేటు, మోసపూరితం ఇళ్లకు తాళాలు పగులకొట్టే వారిని దొంగలంటారు. గత ప్రభుత్వం గుర్రాలతో తొక్కించిందని చెప్పి తాను అధికారంలోకి రాగానే వేతనాలు పెంచుతానని మాట ఇచ్చి నేడు కేంద్రాలకు తాళాలు పగలకొట్టించి అంగన్‌వాడీల మనోభావాలను ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు. అంగన్‌వాడీలకు కేంద్రాలకు సరఫరా చేసే కోడిగుడ్లు, పోషకాహారం అందించడంలో రూ.కోట్లు కుంభకోనాలకు పాల్పడుతున్న ప్రభుత్వమే అసలైన ముద్దాయి. అటు జీతాలు పెంచకుండా అంగన్‌వాడీలను, నాణ్యమైన పోషకాహారం ఇవ్వకుండా పిల్లలు, తల్లులు పేదల పొట్టుకొడుతున్న దర్మార్గ ప్రభుత్వమిది. కేంద్ర ప్రభుత్వ అండతో సీఎం దుష్టపాలన సాగిస్తున్నారు. సీఎం మళ్లీ అధికారం కోసం ఎన్నికల యావలో ఉన్నారు తప్ప, అంగన్‌వాడీలు కార్మికులు పేదల బాధలను పట్టించుకునే తీరిక, చిత్తశుద్ధి ఆయనకు లేదు, ప్రతిపక్షంలో ఉండగా అంగన్‌వాడీల ఆందోళనకు మద్దతు తెలిపిన జగన్, వైసీపీ నేడు అంగన్‌వాడీల ఉద్యమాన్ని దెబ్బతీయటానికి ప్రయత్నం చేయటం ద్వంద వైఖరికి నిదర్శనం అంగన్‌వాడీలు సాగిస్తున్న రాజకీయ పోరాటం కాదు, వారి కడుపు నింపుకోవడం కోసం చేస్తున్న ఉద్యం, న్యాయమైన కోర్కెలు పరిష్కారం కోసం చేస్తున్న పోరాటం అంగన్‌వాడీలు ఇతర కార్మికుల అణచివేతకు పూనుకున్న గత ప్రభుత్వాలు ప్రజా గ్రహానికి గురైయ్యాయి. వైసీపీ ప్రభుత్వానికి అదే తరహాలో ప్రజలు బుద్ధిచెబుతారు. ఇప్పటికైనా చర్చలు జరపండి, సీఎం స్వయంగా జోక్యం చేసుకోవాలి, న్యాయమైన కోర్కెలు తీర్చాలి, వేతనాలు పెంచాలి, గ్రాడ్యుటీ ఇవ్వాలి, లేని ఎడల ఉద్యమం ఉదతం అవుతుంది. అంగన్‌వాడీల ఉద్యమానికి ప్రజల అండగా నిలుస్తారని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ , సీఐటీయూ అనుబంధం అంగన్‌వాడీ వర్కర్సు శారదమ్మ, రూపరాణి, సరళమ్మ సుబాషిని, రెడ్డెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల జూనియర్ కళాశాలను తనిఖీచేసిన ఎంపీడీఓ

కేవి.పల్లె, డిసెంబరు 21 ప్రభాతవార్తః



మండలంలోని ఆంధ్రప్రదేశ్ గ్యారంపల్లె గురుకుల జూనియర్ కళాశాలను ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి గురువారం తనిఖీచేవారు. ఆయనతో పాటు ఎండోమెంటు అధికారి విశ్వనాథ్, ఉపాధిహామీ ఏపీఓ నాగరాజు, జూనియర్ ఇంజినీర్ రమణలు కళాశాలలోని వసతిగహం, డైనింగ్‌హాల్, డార్మెటరీ వసతిగదులును, తరగతి గదులను తనిఖీచేసి సంతప్తి వ్యక్తం చేశారు. అధ్యాపకులతో , విద్యార్థులతో మాట్లాడి కాంపౌండ్‌వాల్, వసతిగదులు, కొరతగా ఉన్నాయని వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పరీక్షలకు బాగా సన్నద్దమై ఈ సంవత్సరం కూడా వందశాతం ఫలితాలు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. కళాశాలలో పచ్చదనం, పరిశుభ్రత, విద్యార్థులకు చక్కటి భోజనం, కల్పిస్తున్నందుకు ప్రిన్సిపాల్ డాక్టర్ యం.చెన్నకేశవులను ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి అభినందించారు.

# ఆడుదాం ఆంధ్రా పోటీలను విజయవంతంగా నిర్వహించాలి

కురబలకోట, డిసెంబర్ 21 ప్రభాతవార్త :



ఆడుదాం ఆంధ్రా పోటీలను గ్రామస్థాయిలో విజయవంతంగా నిర్వహించాలని ఎంపిపి దస్తగిరిసాబ్ అన్నారు. గురువారం ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, పిఈటిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి, మండల స్థాయి క్రీడలకు అనువైన మైదానాలను ఎంపిక చేసి పోటీలను నిర్వహించాలని ఆయన సూచించారు. సమావేశంలో ఎంపిడిఓ దిలీప్‌కుమార్, తహశీల్దార్ భీమేశ్వర్‌రావు, ఎంఈఓ-2శ్రీనివాసులు, పంచాయితీకార్యదర్శులు, పిఈటిలు పాల్గొన్నారు.

# కురబలకోటలో సిఎం జన్మదిన వేడుకలు

కురబలకోట, డిసెంబర్ 21 ప్రభాతవార్త :



కురబలకోట మండలంలో గురువారం సిఎం జన్మదిన వేడుకలను వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు వేడుకగా నిర్వహించారు. అంగళ్ళులో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ఊరేగింపుగా విచ్చేసి బస్టాండులో బాణసంచా పేల్చి కేక్‌ను కట్ చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల వారికిఅభివృద్ది సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని ఎంపిపి దస్తగిరి సాబ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డిలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బైసాని జ్యోతి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ డిఆర్.ఉమా పతిరెడ్డి, సర్పంచ్‌లు పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, ఆర్‌కె.క్రిష్టారెడ్డి, సోమిరెడ్డి, సుక్కా సుజాత, శ్రీనివాసులు, వైస్ ఎంపిపి రమణారెడ్డి, భూదేవి, నాయకులు ఆనందరెడ్డి, సతీష్‌కుమార్‌రెడ్డి, గిరి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు

రామసముద్రం, డిసెంబర్ 21 ప్రభాతవార్త :



మండలం కేంద్రంలో గురువారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచాపేల్చి, కేక్‌కట్ చేసి కార్యకర్తలు పంచిపెట్టుకొన్నారు. ఈ జన్మదిన వేడుకలు మైనార్టీ యువ నాయకులు సర్దార్‌బాషా ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో చెంబకూరు పంచాయితీ ఛైర్మెన్ జికె చంద్ర, ఎంపిపి కుసుమకుమారి, జడ్పిటిసి రామచంద్రారెడ్డి, మండల కన్వీనర్ నందరెడ్డి, సీనియర్ నాయకులు భాస్కర్‌గౌడు, బిసి నాయకులు గెవెన్న, దొడ్డిపల్లె ఆంనద, గంగాదర్‌నాయుడు, రాధారెడ్డి, సుబ్బారెడ్డి, బాలాజి, క్రిష్నప్ప, నారాయణస్వామి, అంబరీష్, విజయారెడ్డి, నాగరాజ, తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దారు నిర్లక్ష్యం పై దర్నా

పీలేరు, డిసెంబరు 21 ప్రభాతవార్తః

స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద గురువారం ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో పీలేరు తహశీల్దారు ధనుంజయులు విధిగా నిర్వహించాల్సిన ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్సు కమిటీ సమావేశం నిర్వహించకపోవడం, సమస్యలు పరిష్కరించడంలో తహశీల్దారు నిర్లక్ష్యం వహిస్తున్న వైఖరికి నిరసనగా కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశం నిర్వహించాలని పలుమార్లు కోరామని తెలిపారు. సమస్యలపై వినతిపత్రాలు సమర్పించి కార్యాలయం చుట్టూ పలుమార్లు తిరిగామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ నాయకులు సుభాష్, శ్రీనివాసులు, వెంకటేష్, గురునాథం, కిల్లా విజయ్‌కు మార్, ధరణ్‌కుమార్, గట్టప్ప, ద్వారక, మల్లికార్జున, కష్ణయ్య, రవీంద్ర, మల్లికార్జున, సురేంద్ర, రాజేష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడప కార్యక్రమంలో ఫిర్యాదుల వెల్లువ

గుర్రంకొండ డిసెంబర్ 21 ప్రభాతవర్త



గగుర్రంకొండలో గడపగడప కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యేచింతలకు స్థానిక విఆర్వోపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. గురువారం ఉదయ ం 7గంటలకు గడప గడప కార్యక్రమంలో పాల్గొని ప్రతిఇంటిలో సంక్షేమపథకాలు అందిన వివరాలు వాలంటీర్ చదివివినిపించడం జరిగింది. ఎమ్మెల్యేచింతల మాట్లాడుతూప్రజలకు ఏమైనాసమస్యలు వుంటేతమదృష్టికి తీసుకురావాలన్నారు. గుర్రంకొండ సర్పంచ్ జమీర్‌అలీఖాన్ గుర్రంకొం గ్రామంఅభివృద్ధితో పాటు ప్రజలకు అన్నివిధాలుగా సహకరిస్తున్నారు. గుర్రంకొంవిఆర్వో పనితీరుపై ప్రజలుహౌసింగ్‌కు దరకాస్తు చేసుకున్నా డబ్బులుఇస్తేనే ఫైలుపైసంతకాలు పెట్టడని ఎమ్మెల్యేకు విన్నవించారు. గట్టిగానిలదీస్తే ప్రభుత్వపథకాలు రానీకుండాచేస్తాననిబెదిరిస్తాడనిచెప్పారు విఆర్వోపై ఫిర్యాదులువిని ఎమ్మెల్యేఅవిక్కయ్యారు. స్థానిక ప్రభుత్వపాఠశాల ఆవరణలో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ జన్మదినవేడుకలను ఘనంగా నిర్వహించారు. గుర్రంకిండలోని పాలెంవీది, మహబూబ్‌నగర్‌కాలనీ, ముబారక్‌నగర్, ఫిరోజ్ నగర్ కాలనీలలో గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. పాళెంవీధిలోవాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఆవీధిప్రజలందరూ సర్పంచ్‌జమీర్‌అలీఖాన్, ఎంపిటీసి ఖదీర్ గ్రామానికిచేస్తున్న సేవలను కొనొయాడారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసి ముక్త్యార్ అలీఖాన్, నాయకులు శివశంకర్, మురాషావల్లీ, నూర్‌సైదుల్లా పాల్గొన్నారు.

# సచివాలయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

గుర్రంకొండ డిసెంబర్ 21 ప్రభాతవార్త



గుర్రంకొండలో నూతనంగా నిర్మించిన సచివాలభవనాలను గురువారం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ప్రారంభించారు. సచివాలయం1 సచివాలయం 2, ఆర్బీకేలు2, విలేజ్‌క్లీనిక్ సెంటర్లను నారాయణ ప్రారంభించారు. ఈసచివాలయం రెండురూ.66లక్షలు, రెండూర్బీకేలకురూ.44లక్షలు, విలేజ్‌క్లీనిక్ సెంటరుకురూ 21 లక్షలు నిర్మించిన భవనాలను ఎమ్మెల్యేచితల ప్రారంభించడ జరిగింది. ఈ భవనాలు నిర్మించిన కాంట్రాక్టర్ ఆర్బీకేడైరెక్టర్ మురాషావల్లీ నిర్మించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసి ముక్తియార్‌అల్లీఖాన్, సింగిల్‌విండో అద్యక్ష్యులు నక్కా చంద్రశేఖర్, ఎంపిపిఅప్పల్లా, నాయకులు ఎస్‌రమేష్, గణేష్, ఆరీఫ్‌బాషా, నక్కా మధూ. ఆదినారాయణ. తదితరులు పాల్గొన్నారు.

# రీజినల్ లెవల్ ఇంటర్ పాలిటెక్నికల్ స్పోర్ట్స్ అండ్‌గేమ్స్‌మీట్

2023 పోటీల బ్యాడ్మింటన్‌విజేత హోత్రిశ్రీ

పీలేరు, డిసెంబరు 21 ప్రభాతవార్తః



తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో రెండు రోజులు జరిగిన రీజినల్ లెవల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ 2023 పోటీలు ముగిశాయి. షటిల్ బ్యాడ్మింటన్ క్రీడ సింగిల్స్ మరియు డబుల్స్‌లో పీలేరుకు చెందిన జాతీయ బ్మాడ్మింటన్ క్రీడాకారుడు, కోచ్ టి. ప్రభాకర్‌రెడ్డి కుమార్తె జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి హోత్రిశ్రీ అంగల్లు గోల్డెన్‌వ్యాలీ పాలిటెక్నిక్ తరఫున ఆడి విజేతగా నిలిచింది. పై కార్యక్రమాకి ముఖ్య అతిధులుగా హాజరైన తితిదే విద్యాశాఖాధికారి డాక్టర్ భాస్కర్‌రెడ్డి, ఎస్వీ యూనివర్శిటీ డీన్ విజయభాస్కర్‌రావు చేతులు మీదుగా కప్‌మరియు సర్టిఫికేట్ అందజేశారు. కుమారి హోత్రిశ్రీ జనవరి 4,5, తేదీలలో అనంతపురంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈసందర్భంగా హోత్రిశ్రీని బ్యాడ్మింటన్ సీనియర్ క్రీడాకారులు రాచపల్లె రాజగోపాల్‌రెడ్డి (విశ్రాంత ప్రధానోపాధ్యాయులు) పట్టణ ప్రముఖులు రేఖారాణి, స్వరాజ్ రెడ్డి దంపతులు హోత్రిశ్రీ అకాడమి సభ్యులు హనీఫ్, గోవర్దన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి రెడ్డిశేఖర్‌రెడ్డి, రెడ్డివారధి, పట్టణంలోని ప్రముఖులు అభినందించారు.

# ట్యాబ్‌లను పంపిణీ చేసిన ఎంపీపీ

చిన్నమండెం, డిసెంబర్ 21(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని ఉర్దూ హైస్కూల్ గర్ల్స్ హైస్కూల్ 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను ఎంపీపీ సుధామాధురి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ 8వ తరగతి విద్యార్థులకు మన జగనన్న ట్యాబ్‌లను అందజేశారన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదవాలన్నదే సీఎం జగన్ ఉద్దేశ్యమన్నారు. ప్రతి ఒక్కరూ మీ చదువుల కోసం మాత్రమే ట్యాబ్‌లను వాడాలని, సినిమాలు చూడకూడదని, మీ చదువుల కోసమే ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆంజనేయులునాయుడు, హెడ్మాస్టర్లు పద్మజ, రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నమండెంలో ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

చిన్నమండెం, డిసెంబర్ 21(ప్రభాతవార్త):



మండల కేంద్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవనాథరెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘ పాదయాత్ర చేపట్టి అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ మళ్లీ సీఎంగానే ఉండాలని పలువురు ప్రజాప్రతినిధులు కోరుకుంటున్నారన్నారు. ఏపీ సీఎం జగన్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నిరంజన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఏజాస్ ఆలీఖాన్, ఎంపీటీసీలు రమేష్, వెంకటప్పనాయుడు, గంగులయ్య, సర్పంచులు నజీర్‌అహ్మద్, లోకేశ్వరరెడ్డి, జగన్నాథరెడ్డి, కళ్లు రమణ, కోఆప్షన్ గౌస్‌సాబ్, మాజీ సర్పంచ్ అమ్మాజీ, గురివిరెడ్డి, ఉపసర్పంచ్ సుదర్శన్‌బాబు, వైసీపీ నాయకులు యహియాఖాన్, ఖదీర్, ప్రతాప్‌రెడ్డి, బుడ్డ శ్రీను, సాదిక్, జేసీపీ శేఖర్, రేపన మురళి, రాజారెడ్డి, జహీర్, నరేష్‌నాయుడు, సలీం, రెడ్డయ్యశెట్టి, సుగతుల్లాఖాన్, పార్టీ నాయకులు, గృహసారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లెలో టీడీపీ విజయ ఢంకా మోగిస్తాం

– టీడీపీ మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి

తంబళ్లపల్లె, డిసెంబరు 21, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో తెదేపా విజయ ఢంకా మోగిస్తామని మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం టీడీపీ మేనిఫెస్టో ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ బుధవారం విశాఖ జిల్లా పోలుపల్లెలో జరిగిన యువగళం సభ సూపర్ సక్సెస్ కావడంతో వైకాపా నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయమన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజలు తెదేపాను ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువత అధ్యక్షుడు గంగరాజు, గ్రామ అధ్యక్షుడు శివ, యువత ఉపాధ్యక్షుడు నరసింహులు, మాధవరెడ్డి, మ్యూజికల్ శివ, నారాయణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అడుగడుగునా యువనేతకు నీరాజనాలు

### రైతులతో మమేకమైన యువనేత రితేష్

బద్వేలు, డిసెంబరు 21 ప్రభాతవార్త :



తెలుగుదేశంపార్టీ యువనేత ,మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు రితేష్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర గురువారం బద్వేలు మండలం మీదుగా అట్లూరువైపుకు సాగింది.అడగడుగునా గ్రామాల ప్రజలు నీరాజనాలు పలికారు. కొత్తూరు నుంచి సాగిన ఈ పాదయాత్ర జోగిరెడ్డిపల్లె, తిప్పనపల్లె, రాజుపాళెం, అప్పరాజుపేట, యర్రబల్లి, లింగాలకుంట, సోమేశ్వరపురం, దేవనగర్, ఎస్. వెంకటాపురం వరకు చేపట్టారు. ప్రతి గ్రామంలోను యువనేతకు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని స్వాగతం పలకడమే కాకుండా యువకులు ఉత్సాహంగా పాదయాత్రలో పాల్గొన్నారు. గురువారం ఉదయం రైతులతో రితేష్ రెడ్డి మమేకమై వారు ఎదుర్కొంటున్న కష్టాలను తెలుసుకున్నారు. పంటలు సాగు చేయడం వలన లబ్ది చేకూరడంలేదని, కష్టానికి తగిన ఫలితం రావడం లేదని రైతులు విన్నవించారు. దీంతో రితేష్‌రెడ్డి భరోసా ఇస్తూ టీడీపీలో అన్ని కష్టాలు తీరిపోతాయని రైతులకు, ప్రజలకు అండగా టీడీపీ ఉంటుందని ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతు సమస్యలు పరిష్కరించే దిశగా అడుగులేస్తామన్నారు. గ్రామాలలో అడుగడుగునా నీరాజనాలు పలుకుతుండడంతో పాదయాత్ర ఉత్సాహంగా సాగింది. సమస్యలను తెలుసుకుంటూ పాదయాత్ర ముందుకు సాగడంతో బద్వేలుఓ టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. వీరివెంట టీడీపీ నాయకులు బొజ్జా రోశన్న, జోగ్గారిపల్లె రామచంద్రారెడ్డి, కాంట్రాక్టర్ శ్రీనివాసుల రెడ్డి, రవికుమార్‌రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మహేష్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

బ్రహ్మంగారిమఠం , డిసెంబరు 21 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని 5 రోడ్లకూడలిలో ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఎంపీపీ వీరనారాయణరెడ్డి కేక్ కట్ చేసి కేక్‌ను అందరికి పంచిపెట్టారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని 2024 సార్వత్రిక ఎన్నికలలో మరళా వైసీపీ అధికారంలోకి వస్తుందని రాబోయే ఆయన జోస్యం చెప్పారు. జన్మదిన వేడుకలకు సర్పంచ్‌లు అయిన రాయపాటి లక్ష్మీదేవి, అనంతరెడ్డి, చెన్న క్రిష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ పసుపులేటి రామయ్య, సహకారం బ్యాంక్ చైర్మన్ సుబ్బారెడ్డి, వైసీపీ పార్టీ మండలఅధ్యక్షులు రత్నకుమార్ యాదవ్, బెస్తసంఘం జిల్లా అధ్యక్షులు కందుకూరు సోమయ్య, మణ్యం శంకర్‌రెడ్డి, కొండా వెంకటరామిరెడ్డి, పూసల భాస్కర్, ఆవుల దస్తగిరి,మద్దిరెడ్డిపల్లె బాల సిద్దారెడ్డి, ముఖమల భాస్కర్‌రెడ్డి, జోగయ్య, నరసారావుపల్లె నాగయ్య, వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా జననేత జగనన్న జన్మదిన వేడుకలు

బద్వేలు , డిసెంబరు 21 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు. రాష్ట్ర నగర కార్పోరేషన్ చైర్మన్ గానుగపెంట రమణమ్మ, గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి బంగారు శీనయ్యల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధ సమక్షంలో విద్యార్థులచే భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల నేత అపరభగీరథుడు అయిన ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనేక సంక్షేమ పథకాలకు రూప కల్పన చేసి ప్రజల పెన్నిదిగా వారి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న జగన్‌మోహన్‌రెడ్డి ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు, వైసీపీ నాయకులు , ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. వీరిలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, పట్టన అధ్యక్షులు సుందరరామిరెడ్డి వైస్ చైర్మన్‌లు గోపాలస్వామి, గోపాలస్వామి, సాయిక్రిష్ణ, యద్దారెడ్డి, తోట నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం

### - అంగన్‌వాడీల సేవలు ప్రశంసనీయం
### - పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి

కడప వైద్యవిభాగం, డిసెంబరు 21, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు ఎదుట సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తుంటే సీఎం జగన్ స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. మహిళలు కన్నీరు కారిస్తే మంచిది కాదని పేర్కొన్నారు. శాంతియుతంగా సమ్మెను విరమింపజేయాలని ప్రభుత్వానికి సూచించారు. వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే అమలు చేయాలన్నారు. సీఎం స్పందించకపోతే ఓటు అనే ఆయుధంతో అంగన్‌వాడీలు తమ సత్తా చూపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, ఎన్ఎస్‌యూఐ బాబు, యూత్ కాంగ్రెస్ మధురెడ్డి, చీకటి చార్లెస్, అలీఖాన్, లక్ష్మయ్య, నరసింహులు, పాలగిరి శివ, బాషా, ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ అర్బన్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి అంజలీదేవి, డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి ఓబులేసు, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## ఎస్సార్ఐటి విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:



ఈ నెల 18, 19 తేదీల్లో రాజంపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నిర్వహించిన అంతర పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో ప్రొద్దుటూరు ఎస్సార్ఐటి విద్యార్థులు ఉత్తమప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి గురువారం తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఈఈ సెకండియర్ డిప్లొమో విద్యార్థులు నిరంజన్‌కుమార్ రెడ్డి 100మీటర్ల పరుగుపందెంలో 3వ స్థానము, 200మీటర్లలో 2వ స్థానము రిలేలో 3వ స్థానము, విష్ణువర్ధన్ రెడ్డి 100 మీటర్లలో మొదటిస్థానము, 200మీటర్లలో మొదటిస్థానంలో, 400మీటర్లలో ప్రధమ, రిలే నందు మూడవ స్థానము సాధించి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ దక్కించుకున్నారని తెలిపారు. ఈసీఈలో సునీల్‌కుమార్ 3వ స్థానం, సివిల్‌లో రాజు మూడవస్థానం సాధించారన్నారు. జనవరి 6,7వ తేదీల్లో అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజిలో జరగబోవు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సంధర్భంగా క్రీడలలో ఉత్తమ ఫలితాలు కనబరిచిన విద్యార్థులకు కళాశాల చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, పీడీలు చరణ్‌రెడ్డి, నాగేంద్రలు అభినందించారు.

## కస్తూర్బాలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

పెండ్లిమర్రి, డిసెంబరు 21, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలంలోని కస్తూర్బా పాఠశాలలో గురువారం ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ వైస్‌ఛైర్మన్ బాలయ్య హాజరై మాట్లాడుతూ డిజిటల్ విద్య కోసం సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. పిల్లలకు మంచి విద్య ఉండాలనే ఉద్దేశంతో ప్రతి విద్యార్థి డిజిటల్ విద్య నేర్చుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో గంగాధర్ నాయక్, ఎస్ఓ సరస్వతి, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ట్యాబ్‌లు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే

రామాపురం, డిసెంబరు 21, ప్రభాతవార్త:



మండలంలోని నీలకంఠారావుపేటలోని జిల్లా పరిషత్ తెలుగు ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న తెలుగు, ఉర్దూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు గురువారం మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి ట్యాబ్‌లను అందజేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏపీలో విద్యారంగం డిజిటలీకరణ దిశగా జగన్ సర్కార్ చారిత్రాత్మక అడుగులు వేస్తున్నారన్నారు. అందులో భాగంగా ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులతో పాటు టీచర్లకు బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు అందజేస్తున్నారన్నారు. ఆయనతో పాటు ఎంఈవోలు రామకృష్ణుడు, జయచంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ, పీడీ నరేంద్రకుమార్‌రెడ్డి, ఎస్‌టీయూ రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ హుక్, వైసీపీ నాయకులు ఆయూబ్, ఇంతియాజ్, సిరాజ్, దర్బార్ బాషా, చాన్‌బాషా, ఇర్షాద్‌బాషా, చోటు, స్కూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పమాల ధారణం.. నియమాల తోరణం

### - ఇరుముడి పూజల్లో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రామాపురం, డిసెంబరు 21, ప్రభాతవార్త:



అయ్యప్ప మాలధారణ నియమాల తోరణమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రామాపురంలోని హరిహరాదుల ఆలయంలో గురువారం అయ్యప్ప మాలధారణ చేసిన స్వాముల ఇరుముడి పూజల్లో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప మాలధారణ వల్ల ఆధ్యాత్మిక చింతన పెరగడమే కాకుండా దురలవాట్లకు దూరమై సంపూర్ణ ఆరోగ్యం, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం, ధార్మిక భావాలు అలవాటు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాసన వెంకటరమణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మురళీధర్ రెడ్డి, సర్పంచులు నాగభూషణ్‌రెడ్డి, వెంకట రెడ్డి, సూరం వెంకట సుబ్బారెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, సత్యయాదవ్ పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

తంబళ్లపల్లె, డిసెంబరు 21, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల కేంద్రంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు వైభవంగా నిర్వహించారు. ఉదయం ఎంపీడీవో కార్యాలయం ఎదుట వైకాపా పతాకావిష్కరణ నాయకులు పోటీలు పడి నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలతో వైఎస్ఆర్ సర్కిల్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూజలు నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సీఎం పాలన జనరంజకంగా ఉందని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని ఆయన పాలనను కొనియాడారు.కార్యక్రమంలో వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ కోటిరెడ్డి, ఆర్టీఏ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నక మల్లికార్జున (రాయల్), మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజిని సురేంద్ర, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, నల్లగుండ్ల మల్లికార్జునరెడ్డి, ఎర్రగుండ్ల శివారెడ్డి, కోఆప్షన్ మెంబర్ జమాల్ బాషా, కిశోర్‌కుమార్‌రెడ్డి, వైకాపా మాజీ మండల అధ్యక్షుడు తాళ్ల చంద్రశేఖర్, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## అరాచక పాలనకు చరమగీతం

### పుట్టా సుధాకర్‌యాదవ్

చాపాడు, డిసెంబర్ 21, ప్రభాతవార్త:



రాబోయే ఎన్నికలలో వైసీపీ అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడనున్నారని మైదుకూరు నియోజికవర్గ టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్‌యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని చియ్యపాడు గ్రామంలో గురువారం బాబు ష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంధబ్బంగా గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో వైకాపా ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల వారు అరాచక పాలనకు విసిగి వేసారి పోయారని రానున్న ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మహాశక్తి మ్యానిఫెస్టోలోని అంశాలను ఇంటింటికి తిరిగి క్లుప్తంగా వివరించారు. స్థానిక టీడీపీ నాయకులు శివారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు పెద్దఎత్తున పూలమాలలు, బాణాసంచాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండట టీడీపీ అధ్యక్షులు అన్నవరం సుధాకర్‌రెడ్డి, నాయకులు అశోక్‌రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, హరిబాబు, శ్రీనివాసులు, మిల్లుశ్రీను, గురువయ్య, వీరశేఖర్ రెడ్డితో పాటు పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం జగన్ జన్మదినం నిరుద్యోగ యువతకు దుర్దినం

### రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు

ప్రొద్దుటూరు డిసెంబర్ 21, ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి పదవి కోసం నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తారని హామీ ఇచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నర ఏళ్లు గడుస్తున్న ఒక్క ఉద్యోగం కూడ కల్పించక నిరుద్యోగులను నిలువున మోసం చేసిన సీఎం జగన్ జన్మదినం నిరుద్యోగ యువతకు దుర్ధినం అని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు విమర్శించారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక పాతబస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆయన నిరసన వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ముఖ్యమంత్రి నిలువునా మోసం చేసి నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైన సీఎం జగన్‌మోహన్ రెడ్డిని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో నిరుద్యోగ యువత కలిసికట్టుగా ఓడించేందుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో తెలుగుయువత జిల్లా కార్యదర్శి ఎమ్మనూరు ఆంజినేయులు, పట్టణ కార్యదర్శి పల్లా సాయిరాం, మండల ఉపాధ్యక్షులు షరీఫ్‌కవి మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలలో వైసీపీకి బుద్ధి చెప్పండి

### - జెడ్పీ మాజీ ఛైర్మన్ సుగవాసి బాలసుబ్రమణ్యం

చిన్నమండెం, డిసెంబర్ 21(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని పలువురు నాయకులు, ప్రజలతో గురువారం రాజంపేట టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి, జెడ్పీ మాజీ ఛైర్మన్ సుగవాసి బాలసుబ్రమణ్యం కలిశారు. ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన పారిశ్రామికవేత్త బొంబాయి ఏజాస్, రైస్‌మిల్ ఊతన్న, పలువురు మైనార్టీ నాయకులు, ప్రజలను కలిశారు. అనంతరం జెడ్పీ మాజీ ఛైర్మన్ సుగవాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ప్రజలందరూ టీడీపీ పార్టీకి ఓట్లేసి వైసీపీకి బుద్ధి చెప్పాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈయన వెంట దేవగుడిపల్లె మాజీ సర్పంచ్ మల్లిఖార్జున, ఇర్షాద్, రాజేందర్, బాషా, మండల తెలుగు యువత అధ్యక్షుడు తౌహీద్, రాంప్రసాద్‌నాయుడు, బాలకృష్ణయాదవ్, శంకర, రామచంద్ర, సైపుల్లా, తాజుద్దీన్, యయాతి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి

### సుధాకర్ రెడ్డి

రాయచోటి,డిసెంబర్21, ప్రభాత వార్త :



విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల యొక్క అలవాట్లను ప్రతి నిత్యం గమనిస్తూ, చెడు దారిలో నడవకుండా చూసుకోవాలని శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి కోరారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నాడు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాలలో పాలిటెక్నక్ విద్యనభ్యశిస్తున్న విద్యార్థినీ విద్యార్థుల తల్లితండ్రులకు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు పిల్లల దినచర్యను గమనిస్తూ ముబైల్ వినియోగం, స్నేహితుల పరిచయాలను గమనించాలని సూచించారు. క్రమంత తప్పకుండా తల్లిదండ్రులు కళాశాలకు వచ్చి విద్యార్థుల హాజరు శాతం అకడమిక్ అంశాలను ఫలితాలను తెలుసుకొని ఉపాధ్యాయుల మరియు విభాగాల అధిపతులతో చర్చించి విలువైన సలహాలను పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.బాలాజి, పాలిటెక్నిక్ విభాగం ఇంచార్జ్ వి.ప్రతాప్ రావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## జగనన్న జన్మదినం విద్యార్థులకు సోపానం

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 21 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థినులకు టాబ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు వారితో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 51వ జన్మదినాన్ని పురస్కరించుకుని బాలికలకు ట్యాబ్‌లను అందజేస్తున్నామని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి జన్మదినం ఒక శుభదినమని వారు అన్నారు. ముఖ్యంగా దేశచరిత్రలో ఇంతటి ఉన్నతభావాలతో ఉన్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో కూడా ఇంటింటికి నిత్యావసర సరకులను, పింఛన్లను అందజేసి గొప్ప నాయకుడిగా ఎదిగారని అన్నారు. సమాజంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి తిరుగులేదని, వందేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ తండ్రి ఆశయాలకు గొప్పగా పనిచేసే నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఉప మండలాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ రథసారథి అని, ప్రతిపక్షాలు కుయుక్తులు, కుట్రలు చేస్తే ఎప్పటికి ఆయన స్థాయికి తగరని ధ్వజారెడ్డి పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో ముఖ్యమంత్రికి మొదటి బహుమతిగా రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని అందజేస్తామని ధ్వజారెడ్డి విలేకరులకు తెలిపారు.కార్యక్రమంలో పుల్లంపేట వైసిపి సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, జబర్దస్త్ హరి, మౌలా, సాయి, భుజంగేశ్వరదేవాలయ ఛైర్మన్ పోకల సుబ్బరాయుడు, పోకల యోగానంద్, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, సుధాకర్‌రాజు, రమణారెడ్డి, రాజారెడ్డి, సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, గోపి, రామక్రిష్ణ, దార్ల చంద్రశేఖర్, యజ్ఞం చంద్రశేఖర్‌తో పాటు వైసిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర, బుడుగుంటపల్లె మాజీ సర్పంచ్ బత్తిన గంగయ్యయాదవ్, వైఎస్ అన్వర్‌బాషా, కరిముల్లా, రవూఫ్, ఎంపిడిఓ ఝాషువ, హెచ్ఎంఎం హైస్కూల్ కరస్పాండెంట్ కెఎం దేవసుందరం, విశ్రాంత వ్యాయమ ఉపాధ్యాయులు గుంటిమడుగు శివశంకర్‌రాజు, గునిశెట్టి రమేష్, ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, బండారు మల్లి, ఎంపిటిసి జనార్ధన్‌రాజు, షఫి, అంబటి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ముందస్తు జన్మదిన వేడుకలు

నందలూరు, డిసెంబరు 21 ప్రభాతవార్త



నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోమన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథులుగా మండల విద్యాధికారి నాగయ్య, రౌఫ్‌బాషాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సిపి నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో నేటి బాలలే రేపటి పౌరులు అని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు ఉన్నత ప్రాధాన్యత అందిస్తున్నారని స్కూల్ యూనిఫాం, అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, విద్యాదీవెన, జగనన్న గోరుముద్ద ఇలా అనేక కార్యక్రమాలు జగనన్న ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. అలాగే నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో కొత్త రూపుదిద్దుకున్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నందలూరు మండల వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు అన్నం నాగేంద్రమూర్తి, నందలూరు సర్పంచ్ మోడపోతుల సుభాషిని రాము, ఎంపిటిసి సుభాన్, ఉపసర్పంచ్ ఇబ్బు, జిల్లా మైనార్టీ వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, మండల కోఆప్షన్ మెంబర్, జెసిఎస్ కన్వీనర్ కలీముల్లాఖాన్, వైసిపి నాయకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేఎస్ఆర్ఎం కళాశాలలో కార్యశాల

కడప, డిసెంబర్ 21, ప్రభాతవార్త:



కే ఎస్ ఆర్ ఎం కళాశాలల రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, అటల్ ఇంకుబేషన్ సెంటర్ (శ్రీ కృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం, అనంతపురం) వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏంట్రప్రేన్యూర్ షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ అనే కార్యక్రమాన్ని అటల్ ఇంకుబేషన్ సెంటర్ మేనేజర్ (ఎస్.కే.యూనివర్శిటీ, అనంతపురం డాక్టర్ సీ.చంద్ర మౌళి నేడు కళాశాలలో నిర్వచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా హాజరైన డాక్టర్ సీ. చంద్ర మౌళి మాట్లాడుతూ అభివృద్ధి చేయడంలో ఆస క్తి ఉన్న వ్యక్తుల వ్యవస్థాపక నైపుణ్యాలు, జ్ఞానం, మనస్తత్వాన్ని పెంపొందించడం, సాంకేతిక శిక్షణ, ఆలోచనా దృక్పథం మెరుగుపరచడానికి వ్యవస్థాపక ప్రతిభను పెంపొందించే లక్ష్యంతో వనరులు, సహాయక విధానాలు అందిస్తాయని పేర్కొన్నారు. అనంతరం నవీన్ లక్కూర్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ మాట్లాడుతూ కార్యక్రమం ద్వారా పట్ల విద్యార్థుల్లో ఆలోచనా విధానం, ఆసక్తిని, జిజ్ఞాసను, ఔన్నత్యాన్ని మెరుగుపడుతుందని ఉద్ఘాటించారు.కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ ఎం. వెంకట నారాయణని కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) వారిని అభినందించారు. కార్యసాలలో 40 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, ప్రోగ్రాం సమన్వయ కర్త ఆచార్య ఎం. వెంకట నారాయణ,అధ్యాపక సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ వినూత్న విధానాలతో అభివృద్ధి

### - విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న సీఎం
### - ట్యాబ్‌లతో నాణ్యమైన బోధన

రాయచోటి రూరల్, డిసెంబరు 21, ప్రభాతవార్త:



సీఎం జగన్ వినూత్న విధానాలతో రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధి పథంలో నడుస్తోందని వైఎస్ఆర్ సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సీఎం జగన్ జన్మదినం పట్టణంలోని మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష, జేసీ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్, మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆధునిక భావాలు, అధునాతన విద్యా విధానాలపై అవగాహన ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయిన తరువాత రాష్ట్రంలో విద్యారంగం తీరు తెన్నులు మారాయన్నారు. ట్యాబ్ దాదాపు రూ.15500 విలువ గల బైజూస్ కంటెంట్‌తో కలిసి ప్రతి 8వ తరగతి విద్యార్థికి రూ.33వేలు లబ్ధి చేకూరిందన్నారు. విద్యార్థులు ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఈవో శ్రీరాం పురుషోత్తం, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వందాడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఛైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహ్మద్‌ఖాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, పీఆర్‌టీయూ రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ గౌరవాధ్యక్షుడు శివకుమార్‌రెడ్డి, జాకీర్, బీసీ సెల్ విజయభాస్కర్, కొలిమి చాన్‌బాషా, జిల్లా అధ్యక్షుడు విక్కీ, దేవేంద్ర, కారంశెట్టి గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

పీలేరు, డిసెంబరు 21 ప్రభాతవార్తః



రాష్ట్ర సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని నియోజకవర్గంలోని ఆరుమండలాలు పీలేరు, కేవి.పల్లె, కలికిరి, కలకడ, వాల్మీకిపురం, గుర్రంకొండలలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కేకు కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం పీలేరులో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రి కావాలని భగవంతున్ని మనసారా ప్రార్థిఇంచారు. సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచిలు వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేవి.పల్లెః స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఎంపీపీ ఈశ్వరమ్మ ఆద్వర్యంలో కేకు కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ వెంకటరమణారెడ్డి, నాయకులు మల్లికార్జున, ధర్మారెడ్డి, సైపుల్లాఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటిలో ఓటర్ల సవరణను తనిఖీ చేసిన జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు మురళీధర్‌రెడ్డి

రాయచోటి రూరల్, డిసెంబరు 21, ప్రభాతవార్త:



రాయచోటిలో చేపడుతున్న ఓటర్ల సవరణను ఏపీ రాష్ట్ర ఎన్నికల కమిషన్ అన్నమయ్య జిల్లాకు ఓటర్ల జాబితా పరిశీలకులుగా నియమించిన మురళీధర్‌రెడ్డి(ఐఏఎస్) జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్, రాయచోటి ఆర్డీవో రంగస్వామిలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రాయచోటి పట్టణంలోని మహబూబ్ బాషా వీధిలో సవరణ ప్రక్రియలో ఉన్న బీఎల్ఓలతో వివద అంశాలపై పలు ప్రశ్నలు అడిగి తగు సూచనలు చేసి ఓటర్ల జాబితాపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన వివిధ ఫార్మేట్‌లను త్వరగా పూర్తి చేయాలని పెండింగ్‌లో ఉంచరాదని సూచించారు. అలాగే రాయచోటి నియోజకవర్గంలోని తహసీల్దార్లతో ఓటర్ల జాబితా సవరణపై సమీక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు, సలహాలు చేశారు.

## ఉపాధి పనులు రైతులకు ఉపయోగపడేలా చేపట్టాలి

### - డ్వామా పీడీ మద్దిలేటి



కలికిరి, డిసెంబరు 21, ప్రభాతవార్త:

మహాత్మగాంధీ జాతీయ, గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులు రైతులకు, ప్రజలకు ఉపయోగపడేలా ఉపాధి సిబ్బంది చేపట్టాలని అన్నమయ్య జిల్లా డ్వామా పీడీ మద్దిలేటి ఉపాధి హామీ పథకం అధికారులను ఆదేశించారు. గురువారం కలికిరి ఎమ్మార్సీ భవనం ఆవరణలో 17వ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీ బహిరంగ సభ జరిగింది. ఈ సభకు పీడీ హాజరయ్యారు. ఈ సభలో కలికిరి మండలంలో 2022-23 సంవత్సరంలో 1294 పనులు చేపట్టి రూ.61032564 ఖర్చు చేయడం జరిగింది. ఈ పనులకు సంబంధించి సామాజిక ఆడిట్ తనిఖీ బృందం గత పది రోజులుగా పంచాయతీల్లో పర్యటించి పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆ పనులకు సంబంధించి బహిరంగ సభలో డీఆర్పీలు చదివి వినిపించారు. ఈ సభలో పీడీ మాట్లాడుతూ పంచాయతీల్లో చేపట్టిన పనులు ఇతర పనులకు మట్టి తరలిస్తున్న వారికి ఉపాధి అధికారులు నోటీసులు ఇవ్వాలన్నారు. ఇటీవల కలికిరి-మదనపల్లె రోడ్డు మార్గంలో జరుగుతున్న హైవే పనులకు మేడికుర్తి పంచాయతీ మర్రికుంటపల్లె పంచాయతీ చెరువుల లోని మట్టిని అధికారులు తరలించడం జరిగింది. దీంతో చెరువుల్లో చేపట్టిన ఉపాధి పనులు కనబడకుండా పోయాయి. ఈ పనులకు సంబంధించి తహసీల్దారు నుంచి పనులు తరలించేందుకు అనుమతి ఇచ్చిన పత్రాలు జమ చేయాలని అధికారులకు సూచించారు. మండల స్థాయి అధికారులు గ్రామాల్లో పర్యటించి కూలీలకు ఉపాధి పనులపై అవగాహన కల్పించి అదే విధంగా మస్టర్ వెరిఫికేషన్ చేయాలని పీడీ ఆదేశించారు. ఈ బహిరంగ సభలో పంచాయతీల్లో జరిగిన అక్రమాలకు డీఆర్పీ అధికారులు చదివి వినిపించగా అక్రమాలకు గురైన రూ.50228 రికవరీ చేశారు. ఈ కార్యక్రమంలో డీవీవో భానుప్రకాష్, ఫుడ్స్‌మెన్ శివప్రసాద్, క్వాలిటీ కంట్రోలర్ ఉమామహేశ్వర్, ఎంపీడీవో గంగయ్య, ఏపీవో సుజాత, ఈవోఆర్డీ పరశురాం, ఎంపీపీ నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, ఎస్ఆర్‌పీ భాస్కర్, డీఆర్పీలు మల్లికార్జునరెడ్డి, బొమ్మప్ప, భవకుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు రెడ్డిబాషా, బొజ్జమ్మ, మనోహర్, పంచాయతీ సర్పంచులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి వెళ్లి నిత్యావసర సరకులు అందించాలి

### ఆర్‌డిఓ జి.రామక్రిష్ణారెడ్డి

రాజంపేట అర్బన్, డిసెంబరు 21 ప్రభాతవార్త

ఎండియు ఆపరేటర్‌లు జనవరి 1 నుంచి తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి నిత్యావసర సరకులు అందించాలని ఆర్‌డిఓ జి.రామక్రిష్ణారెడ్డి ఆదేశించారు. గురువారం రాజంపేట, నందలూరు, పెనగలూరు మండలాలకు సంబంధించిన చౌకదుకాణం డీలర్లు, ఎండియు ఆపరేటర్లతో సమావేశమయ్యారు. రేషన్‌కార్డుదారులు ఇబ్బంది పడకుండా రేషన్ సరుకులు అందించాలని ఆదేశించారు. డీలర్లు అందరూ ఈనెలాఖరులోగానే సరకులను తీసుకెళ్లి సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ సమావేశంలో పెనగలూరు తహశిల్దారు శ్రీధర్‌రావు, రాజంపేట డిటి శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.